RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక
ఎడిటర్: మల్లె నాగిరెడ్డి



మహిళాబిల్లు, పునర్విభజన చట్టం

## ఎపి ఇంటర్ ఫలితాలు విడుదల



నల్గొండ హైదరాబాద్ సంపుటి : 4. సంచిక :209 గురువారం 16 ఏప్రిల్ 2026 పేజీలు 8 వెల: రూ.1.00 epaper.manasakshi.in

### బీసీ బిల్లు తర్వాతే మహిళా
## ఉపకోటా సాధ్యం



చట్టసభల్లో ఎస్సీ, ఎస్టీల మాదిరిగా బీసీలకు రిజర్వేషన్లు లేకపోవడంతో మహిళా రిజర్వేషన్లలో బీసీ కోటా సాధ్యం కాదు. బీసీ బిల్లు తర్వాతే మహిళా బిల్లులో బీసీ మహిళలకు ఉపకోటా సాధ్యమవుతుంది. ఈ విషయం తెలిసినా బీసీలను ప్రతిపక్షాలు తప్పుదోవ పట్టిస్తున్నాయి" అని బీసీ ఐకాస ఛైర్మన్, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ఆరోపించారు. ప్రతిపక్షాలు బీసీ బిల్లుపై డిమాండ్ చేయాలే తప్ప బీసీ కోటాపై కాదని సూచించారు. బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు నీల వెంకటేశ్ అధ్యక్షతన బుధవారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడారు.







# నామినేటెడ్ పదవుల భర్తీ

**నాలుగైదు రోజుల్లో బీసీ కులాల సమాఖ్యలకు ఛైర్మన్లు**
**సీఎం రేవంత్‌రెడ్డితో మీనాక్షి, మహేశ్‌కుమార్‌గౌడ్ సుదీర్ఘ భేటీ**

# కొలిక్కి..

హైదరాబాద్: పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న నాయకులకు వెంటనే నామినేటెడ్ పదవులను ఇవ్వాలని రాష్ట్ర కాంగ్రెస్ నిర్ణయించింది. బుధవారం ముఖ్యమంత్రి నివాసంలో రేవంత్‌రెడ్డితో ఏఐసీసీ ఇంఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ సుదీర్ఘంగా చర్చించారు. తాజా రాజకీయ పరిణామాలు, పెండింగులో ఉన్న నామినేటెడ్, పీసీసీ పదవుల భర్తీపై ఎక్కువగా మాట్లాడినట్లు తెలుస్తోంది. మహిళా రిజర్వేషన్లు, పునర్విభజన బిల్లుల ఆమోదానికి భాజపా అనుసరిస్తున్న వైఖరి సరిగా లేదని ఈ సమావేశంలో పాల్గొన్న నేతలు అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. ఈ బిల్లులను ఒకేసారి పార్లమెంటులో ప్రవేశపెట్టాల్సిన అవసరం లేదని, తమిళనాడు, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల కోసమే భాజపా ఈ బిల్లులపై ఏకపక్షంగా వ్యవహరిస్తున్నట్లు వారు చర్చించినట్లు సమాచారం. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పలువురిని కార్పొరేషన్ ఛైర్మన్లుగా నియమించగా.. పదవీకాలం త్వరలో పూర్తి కాబోతున్నందున వారి పనితీరుపై ఆరా తీసినట్లు సమాచారం. సరిగా పనిచేయనివారి పదవీకాలం పొడిగించకుండా కొత్తవారికి అవకాశం కల్పించాలని చర్చించినట్లు తెలిసింది. వెనుకబడిన కులాల సమాఖ్యలు 17 ఉన్నాయని, వాటికి ఛైర్మన్లను, డైరక్టర్లను నియమించాలని నేతలు నిర్ణయించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఆయా కులాల్లో పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్నవారిని గుర్తించి జాబితా పంపాలని పీసీసీకి సీఎం సూచించినట్లు సమాచారం.

"మహిళా రిజర్వేషన్లు, పునర్విభజన బిల్లుల ఆమోదంతో రాష్ట్రంలో రానున్న మార్పులపైనా సమావేశంలో చర్చించినట్లు సమాచారం. మహిళా రిజర్వేషన్ల కారణంగా వచ్చే ఎన్నికల్లో కొత్తగా 55 మంది ఎమ్మెల్యేలుగా, మరో 9 మంది ఎంపీలుగా ఎన్నికవుతారని, ఇందుకోసం పార్టీలో కష్టపడి పనిచేసే మహిళలను గుర్తించి నాయకులుగా ఎదిగేలా బాగా ప్రోత్సహించాలని నిర్ణయించారు. మహిళలకు ఏ నియోజకవర్గం రిజర్వు అయినా కనీసం అక్కడ ముగ్గురు నుంచి నలుగురు సమర్థ మహిళా అభ్యర్థులు ఉండేలా చూడాలని మీనాక్షి సూచించినట్లు తెలిసింది. ప్రధానంగా వెనుకబడిన వర్గాలు, దళితులు, గిరిజనులు, ఇతర సామాజిక వర్గాల్లో ఎన్నికల్లో పోటీకి దీటైన మహిళలను గుర్తించి నాయకులుగా ఎదిగేలా పీసీసీ అన్ని రకాలుగా ప్రోత్సహించాలని ఆమె స్పష్టం చేసినట్లు తెలిసింది.

## జీవన్‌రెడ్డి వెళ్లినా.. నష్టం లేదు

పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా ముగ్గురు లేదా నలుగురిని నియమించాలని చర్చించినట్లు సమాచారం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనారిటీ వర్గాల నుంచి ఒక్కొక్కరిని వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించాలని గతంలో ప్రతిపాదన రాగా వద్దనుకున్నారు. కానీ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి ముఖ్యమైన నేతలను పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా నియమిస్తే మేలు అని మళ్లీ పరిశీలిస్తున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. పీసీసీ కార్యవర్గంలో ఖాళీగా ఉన్న కార్యదర్శి, ఇతర పదవులను కూడా వెంటనే భర్తీ చేయాలని మీనాక్షి సూచించినట్లు సమాచారం. జగిత్యాలలో మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి భారాసలోకి వెళ్లినా అక్కడున్న కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు పార్టీతోనే ఉన్నారని మహేశ్‌కుమార్‌గౌడ్ చెప్పారు. జీవన్‌రెడ్డి వెళ్లడం వల్ల పార్టీకి పెద్దగా నష్టం ఉండదని, ఆయనకు పలుమార్లు టికెట్ ఇచ్చినా ప్రజల్లో బలంలేకనే గెలవలేకపోయినట్లు నేతలు చర్చించినట్లు తెలుస్తోంది. భారాస నేతలు కావాలనే ప్రభుత్వంపై ముఖ్యంగా మంత్రులపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, సోషల్ మీడియాలో అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని వాటిని పార్టీ నేతలు, మంత్రులు గట్టిగా తిప్పికొట్టాలని నిర్ణయించినట్లు సమాచారం.

### దక్షిణాదికి అన్యాయం చేస్తే
## పెను ఉద్యమమే



హైదరాబాద్: దక్షిణాదికి ప్రాతినిధ్యం తగ్గేలా లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన జరిగితే... అది కేవలం ఒక రాజకీయ ప్రక్రియగానో, చట్ట సవరణగానో మిగిలిపోదని, మొత్తం దక్షిణ భారతదేశం అంతటా ఒక బలమైన ప్రజా ఉద్యమానికి దారితీస్తుందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ విషయంలో భారాస వైఖరిలో ఎలాంటి మార్పు లేదని, మూడేళ్ల కిందట తాము తీసుకున్న దృఢమైన నిర్ణయానికే కట్టుబడి ఉన్నామని ఆయన తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజన అంశంపై బుధవారం 'ఎక్స్' వేదికగా కేటీఆర్ స్పందించారు. "దేశాభివృద్ధిలో దక్షిణాది రాష్ట్రాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. జనాభా నియంత్రణతోపాటు వివిధ రంగాల్లో అద్భుత ప్రగతి సాధిస్తున్నాయి. ఈ పునర్విభజనతో దక్షిణ రాష్ట్రాలకు రాజకీయంగా అన్యాయం జరుగుతుంది. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలను ప్రోత్సహించాల్సింది పోయి, వాటి ప్రాతినిధ్యాన్ని తగ్గించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. దేశంలోని అత్యున్నత ప్రజాస్వామ్య వేదికైన పార్లమెంటులో మా ప్రజల స్వరాన్ని, ప్రాతినిధ్యాన్ని అణచివేయాలని చూస్తే.. మేం నిశ్శబ్దంగా ఉండబోం" అని కేటీఆర్ పేర్కొన్నారు.



2లో..

## మార్కెట్ యార్డ్‌ల
### అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు

యార్డుల్లో 'జీరో బిజినెస్' అంశంపై మంత్రి ఆగ్రహం
మార్కెట్ యార్డుల్లో 'జీరో బిజినెస్' అంశంపై మం
రెండేళ్లలో మొత్తం రూ.568.50 కోట్ల వ్యయం
లైసెన్సులు కొనసాగిస్తున్న ట్రేడర్లపై కఠిన చర్యలు
మార్కెటింగ్, మార్క్‌ఫెడ్
అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష



2లో..

## మహిళా బిల్లుకు ఓకే
### డీలిమిటేషన్ బిల్లుకు నో

వ్యతిరేకంగా ఓటేస్తామన్న ఖర్గే

## పునర్విభజన
### జనాభా ప్రకారమే



**రాజ్యాంగం నిర్దేశించింది కూడా ఇదే**
**సీఎం రేవంత్ గందరగోళ వ్యాఖ్యలు తగవు**
**బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు**

వరంగల్: నియోజకవర్గాల పునర్విభజన అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కావాలనే అసత్య ప్రచారానికి తెరలేపారని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు విమర్శించారు. బుధవారం వరంగల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. నియోజకవర్గాల పునర్విభజన అనేది రాజ్యాంగబద్ధమైన పక్రియ అని రాంచందర్‌రావు స్పష్టం చేశారు. సీట్ల పెంపు అనేది 2011 జనాభా లెక్కల ఆధారంగానే జరుగుతుంది. ఇందులో ఎలాంటి అనుమానాలకు తావులేదు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ప్రజల్లో గందరగోళం సృష్టించేలా మాట్లాడుతూ రాజకీయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన 'హైబ్రిడ్ సిస్టమ్' అనే విధానం ప్రపంచంలోనే ఎక్కడా లేదని రాంచందర్‌రావు ఎద్దేవా చేశారు. డీలిమిటేషన్‌కు సంబంధించి రేవంత్ రెడ్డి చెబుతున్న ప్రతిపాదనలు అసంబద్ధంగా ఉన్నాయని, అవేవీ చట్టబద్ధమైనవి కావని ఆయన కొట్టిపారేశారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ఇండియా కూటమి, కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నాయని ధ్వజమెత్తారు. నియోజకవర్గాల పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్న ప్రచారంలో వాస్తవం లేదు. సీఎం రేవంత్ రెడ్డి తన బాధ్యతారాహిత్య వ్యాఖ్యలతో ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని రాంచందర్‌రావు అన్నారు. దేశవ్యాప్తంగా డీలిమిటేషన్ పక్రియపై చర్చ జరుగుతున్న వేళ, రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న వ్యాఖ్యలు కేవలం కేంద్ర ప్రభుత్వంపై బురద చల్లడానికేనని రాంచందర్‌రావు విమర్శించారు. పునర్విభజన పక్రియ చట్టప్రకారం పారదర్శకంగా జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.



## తెలంగాణలో భగ్గుమంటున్న భానుడు

**పలు ప్రాంతాల్లో 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు**

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. మధ్యాహ్నమైతే చాలు భానుడు భగ్గుమంటున్నాడు. దాంతో వాతావరణ కేంద్రం హైదరాబాద్ సహా పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారిచేసింది. ఆరెంజ్ అలర్ట్ జారీచేయబడిన జిల్లాల్లో ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్ నగర్, నిజామాబాద్, ఖమ్మం, మెదక్, మేడ్చల్ మల్కాజ్‌గిరి ఉన్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఇవాళ ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలు దాటి నమోదయ్యాయి. రానున్న మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు క్రమంగా మరో ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాగల మూడు రోజులు పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆయా జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల మేర నమోదయ్యే ఛాన్స్ ఉందని పేర్కొంది.నిజామాబాద్, ఖమ్మం, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని, గురువారం ఉమ్మడి ఆదిలాబాద్‌తోపాటు నాగర్ కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీస్తాయని తెలిపింది. వడగాలులు వీచే జిల్లాలకు వాతావరణ శాఖ యెల్లో అలర్ట్ జారీచేసింది.

### పరిగిలో ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో
**ఆందోళనకు దిగిన జాగృతి అధ్యక్షురాలు కవిత**
## భూసేకరణ



వికారాబాద్: వికారాబాద్‌లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అరెస్టు చేశారు. పరిగిలో ఇండస్ట్రియల్ కారిడార్ కోసం రైతుల భూములను బలవంతంగా సేకరిస్తున్నారని ఆరోపిస్తూ ఉదయం నుంచి కవిత ఆందోళన చేశారు. ఈ క్రమంలోనే రైతులతో కలిసి వికారాబాద్ ఆర్డీవో కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ప్రభుత్వం పారిశ్రామికీకరణ ముసుగులో రైతుల పొట్ట కొడుతోందని ఆమె ఆరోపించారు. భూసేకరణ ఆపకపోతే ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామన్నారు. తక్షణమే భూసేకరణ నోటిఫికేషన్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతకుముందు స్థానిక ఎన్టీఆర్ చౌరస్తాలో రైతులు రాస్తారోకో నిర్వహించారు. ఈ క్రమంలో రైతులు, పోలీసుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. దీంతో కొంతమందిని పోలీసులు అరెస్టు చేశారు. తెలంగాణ జాగృతి, ధర్మ సమాజ్ పార్టీలు రైతులకు సంఘీభావం తెలిపాయి.

### జనాభా ప్రకారం
## ఆలోచిస్తే నష్టమే



2లో..

**అందుకే రాష్ట్రాల్లో 50 శాతం పెంపు**
**బిజెపి శాసనసభాపక్ష నేత ఏలేటి**

# పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా కృషి

తిరుపతి: తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తనను ఎంపిక చేయటాన్ని అదృష్టంగా భావిస్తున్నానని మంత్రి నారా లోకేశ్ అన్నారు. పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా కష్టపడతానని, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు. బుధవారం చంద్రగిరి నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో లోకేశ్ పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎంపికైన యువనేత లోకేశ్ తొలిసారిగా తమ ప్రాంతానికి రావడంతో చంద్రగిరి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పూలమాలలతో ఆయనను ముంచెత్తారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. 'ప్రత్యర్థులు బెదిరించినా భయపడకుండా తొడగొట్టి ఎన్నికల బరిలో నిలబడిన అంజిరెడ్డి తాత.. ప్రాణం పోతున్నా ప్రత్యర్థి పేరు తన నోట పలకని తోట చంద్రయ్య.. రక్తమోడుతున్నా పోలింగ్ బూతులో కూర్చున్న మంజులారెడ్డి నాకు స్ఫూర్తి. మీ అందరి త్యాగాల వల్లే 94 శాతం సీట్లతో ఈ రోజు మేమంతా ఇక్కడ కూర్చున్నాం. ప్రజలు, కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి, ఇబ్బంది పెట్టిన వారిపై చర్యలుం టాయని పాదయాత్రలో చెప్పా.. అదే ఇప్పుడు చేస్తున్నాం. మేం వారి మాదిరిగా రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేయడం లేదని అన్నారు. అభంశుభం తెలియని అమర్నాథ్ గౌడ్, అబ్దుల్ సలాం, తోట చంద్రయ్య వంటి వారిని నిర్దాక్షిణ్యంగా పొట్టనబెట్టుకున్నారు. దోషులపై చట్టపరిధిలో చర్యలు తీసుకుంటున్నాం. మూడు రోజుల క్రితం దేవాలయానికి అడ్డుగా ఉన్న కారు తీయమని చెప్పినందుకు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మనుషులు భక్తులపై దాడిచేశారు. భక్తులపై దాడిచేస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. అటువంటి దుశ్చర్యకు పాల్పడేవారిని వదిలిపెట్టే ప్రసక్తిలేదని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తన రాజకీయ జీవితాన్ని చంద్రగిరి నుంచే ప్రారంభించారు' అని అన్నారు. 'యువగళం పాదయాత్రలో చంద్రగిరి నాకు టర్నింగ్ పాయింట్. ఈ రోజు ఇక్కడే నా రాజకీయ పదోన్నతికి సంబంధించిన శుభవార్త విన్నాను. అందుకే చంద్రగిరి మాకు అచ్చివచ్చిన నియోజకవర్గం. తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే అధినేత. ఇటీవల పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున సీఎం చంద్రబాబు పక్కన సామాన్య కార్యకర్తలు కూర్చున్నారు. కార్యకర్తల కోసం సుమారు రూ.150 కోట్ల బీమా సొమ్ము వెచ్చించాం. గత ప్రభుత్వంలో కేడర్‌పై పెట్టిన తప్పుడు కేసులన్నీ ఎత్తేస్తాం. గతంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులు చాలా వరకు క్లియర్ చేశాం. మిగిలినవి కూడా త్వరలో విడుదల చేస్తాం. కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేసే బాధ్యత మేం తీసుకుంటాం. కోటిమంది సభ్యులు గల అతిపెద్ద కుటుంబం తెలుగుదేశం అని అన్నారు. ఇంత పెద్ద కుటుంబంలో చిన్నచిన్న సమస్యలు సహజం. నమ్మిన సిద్ధాంతం కోసం కేడర్ కలసికట్టుగా కష్టపడి పనిచేయాలి. అలిగి ఇంట్లో పడుకుంటే నష్టపోయేది మనమే. అధునాతన టెక్నాలజీతో ప్రతి కార్యకర్త చేసే పనిని ట్రాక్ చేస్తున్నాం. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను 'మై టీడీపీ యాప్' ద్వారా గుర్తించి, సముచిత స్థానం కల్పిస్తాం. చంద్రగిరి చెవిలో పువ్వుగా పేరొందిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని జగనే నమ్మడం లేదు. ఆయన చేతివాటం జగన్‌కు అర్థమైంది. మద్యంలో 600 కోట్లు కొట్టేశాడు. దేవుడి లడ్డూలు, వస్త్రాలను సైతం అమ్ముకున్నాడు. అటువంటి అవినీతిపరుడి నుంచి చంద్రగిరి ప్రజలకు విముక్తి లభించింది. ఎమ్మెల్యే పులివర్తి నాని నియోజకవర్గంలో పనుల కోసం మా వెంట పడుతుంటారు. గత 22 నెలల్లో నియోజకవర్గంలో రూ.900 కోట్లతో పనులకు శ్రీకారం చుట్టారు. చంద్రగిరికి పరిశ్రమలు తెచ్చే బాధ్యత నాది. చిన్నచిన్న సమస్యలను పక్కనబెట్టి టీడీపీ, జనసేన, బీజేపీ కేడర్ కలసికట్టుగా ప్రత్యర్థులపై పోరాడాలని అన్నారు.

## మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు

హైదరాబాద్: తెలంగాణలో వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధి, పారదర్శకతపై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ అధికారులతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధి పనుల పురోగతి, రైతులకు అందుతున్న సౌకర్యాలపై ఆయన అధికారులతో చర్చించారు. గత రెండు సంవత్సరాల్లో మొత్తం రూ.568.50 కోట్ల వ్యయంతో 630 అభివృద్ధి పనులు మంజూరు చేసినట్లు మంత్రికి అధికారులు వెల్లడించారు. ఇందులో రూ.128 కోట్లతో 113 పనులు పూర్తయ్యాయని నివేదిక సమర్పించారు. మిగిలిన పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. ప్రతి పనికి టైమ్‌లైన్ నిర్ణయించి వేగంగా ముందుకు తీసుకెళ్లాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. మార్కెట్ యార్డుల్లో 'జీరో బిజినెస్' అంశంపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాపారం చేయకుండా లైసెన్సులు కొనసాగిస్తున్న ట్రేడర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారి లైసెన్సులను రద్దు చేయాలని ఆదేశించారు. అలాంటి వారికి సహకరించే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. అభివృద్ధి పనుల పర్యవేక్షణ కోసం ప్రత్యేక డ్యాష్‌బోర్డ్ ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, పంట ఉత్పత్తుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు తుమ్మల. గడ్డిఅన్నారం మార్కెట్‌లో 'స్మార్ట్ మార్కెట్ యార్డ్' అమలు చేయాలని, డిజిటలైజేషన్ ద్వారా జీరో బిజినెస్ సమస్యను తగ్గించాలని నిర్ణయించారు. కోహెడ మార్కెట్ అభివృద్ధి పనులకు త్వరలో టెండర్లు పిలవనున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్ ఖర్చు తగ్గింపుపైనా మంత్రి దృష్టి సారించారు. మార్కెట్ యార్డుల్లో సోలార్ రూఫ్‌టాప్ ప్రాజెక్టులను వేగవంతం చేసి, జులై చివరి నాటికి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలని అన్నారు. వ్యవసాయ కొనుగోళ్ల విషయానికి వస్తే.. ఖరీఫ్ సీజన్‌లో పత్తి కొనుగోళ్లు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లకు మిర్చి అధికంగా వస్తోందని పేర్కొన్నారు. మరోవైపు ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. టార్పాలిన్లు, తేమ కొలమానాలు, డ్రైయర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. మొక్కజొన్న కొనుగోళ్లలోనూ రైతులకు పూర్తి రక్షణ కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. అలాగే రైతుల ఖాతాలకు నేరుగా చెల్లింపులు చేస్తామని స్పష్టం చేశారు. మొత్తం మీద మార్కెట్ యార్డ్‌లను ఆధునీకరించి, రైతులకు అనుకూలంగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తుమ్మల వెల్లడించారు.

## డీలిమిటేషన్ కేవలం రాజకీయ సవరణగా మిగలొద్దు

హైదరాబాద్ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కేంద్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక జారీ చేశారు. దక్షిణాదికి ప్రాతినిధ్యం తగ్గేలా డీలిమిటేషన్ జరిగితే అది కేవలం ఒక రాజకీయ పక్రియగానో లేక చట్ట సవరణ గానో మిగిలిపోదని అన్నారు. మొత్తం దక్షిణ భారతదేశం అంతటా ఒక బలమైన ప్రజా ఉద్యమానికి దారితీస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని తేల్చి చెప్పారు. మూడేళ్ల క్రితం తాము తీసుకున్న దృఢమైన నిర్ణయానికే కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు.

తామంతా గర్వించదగ్గ భారతీయులమని, దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న అత్యుత్తమ రాష్ట్రాల ప్రతినిధులమని కేటీఆర్ పేర్కొన్నారు. జనాభా నియంత్రణతో పాటు వివిధ రంగాల్లో అద్భుత ప్రగతి సాధిస్తున్న దక్షిణ రాష్ట్రాలకు, ఈ పునర్విభజన వల్ల రాజకీయంగా అన్యాయం జరగడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలను ప్రోత్సహించాల్సింది.

# ఎపి ఇంటర్ ఫలితాలు విడుదల

అమరావతి,ఏప్రిల్15(ఆర్ఎన్ఎ): ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదలయ్యాయి. బుధవారం ఉదయం మంత్రి నారా లోకేశ్ ఫలితాలను విడుదల చేశారు. ఈ ఏడాది ఇంటర్ ఫలితాల్లో రికార్డు స్థాయిలో ఉత్తీర్ణత నమోదు అయ్యింది. గత 12 ఏళ్లలో అత్యధికంగా మొదటి సంవత్సరం విద్యార్థులు 77 శాతం పాస్ అయ్యారు. రెండో సంవత్సరం విద్యార్థులు 81 శాతం పాస్‌తో రెండో అత్యుత్తమ ఫలితాలను సాధించారు. విద్యార్థులు తమ ఫలితాలనువెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. మెసేజ్‌ను 9552300009 నంబర్‌కు వాట్సాప్‌లో పంపితే కూడా ఫలితాలు అందుబాటులో ఉంటాయి. ప్రభుత్వ, ప్రభుత్వ ఆధీన కళాశాలల్లో ఈ ఏడాది మెరుగైన ఫలితాలు వచ్చాయి. గవర్నమెంట్ జూనియర్ కాలేజీల్లో మొదటి సంవత్సరం 54 శాతం ఉత్తీర్ణత నమోదైంది. రెండో సంవత్సరం జీజేసీల్లో 68 శాతం పాస్ అయ్యారు. ఇది గత 12 ఏళ్లలో అత్యధిక ఉత్తీర్ణతగా నమోదు అయింది. విద్యార్థులు, ప్రిన్సిపల్స్, లెక్చరర్ల సమిష్టి కృషి వల్లే ఈ ఫలితాలు వచ్చాయని అధికారులు



తెలిపారు. అకడమిక్ ఎక్సలెన్స్ కోసం అందరూ కలిసి కృషి చేయడం ఫలించిందని ప్రశంసించారు. ఇంటర్ ఫలితాల్లో అబ్బాయిల కంటే అమ్మాయిలు మెరుగైన ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరం అమ్మాయిల పాస్ శాతం 85శాతంగా నమోదయ్యింది. ప్రథమ సంవత్సరం అమ్మాయిల పాస్ శాతం 81శాతంగా నమోదు అయ్యింది. రీకౌంటింగ్ / రీవెరిఫికేషన్ దరఖాస్తులలను ఏప్రిల్ 20 నుంచి 27 వరకు
వరకు స్వీకరిస్తారు.

స్కాన్ కాపీతో రీవెరిఫికేషన్‌కు అవకాశం ఉంది. సప్లిమెంటరీ పరీక్షలు మే 21 నుంచి జూన్ 4 వరకు థియరీ పరీక్షలు, జూన్ 7 నుంచి 11 వరకు ప్రాక్టికల్స్ రెండు సెషన్లలో పరీక్షల నిర్వహణ ఉంటుంది. మొదటి సంవత్సరం పాస్ అయిన వారికి ఇంప్రూవ్‌మెంట్‌కు ఛాన్స్ ఉంది. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పూర్తి పరీక్షలు రాయాల్సి ఉంటుంది. ఫెయిల్ అయిన విద్యార్థులు నిరాశ చెందవద్దని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. తిరిగి కృషి చేసి విజయం సాధించాలని వారికి పిలుపు ఇచ్చారు. ఈ సమయంలో తల్లిదండ్రులు విద్యార్థులకు మానసిక బలం ఇవ్వాలని, భవిష్యత్తు లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని విజయాలు సాధించాలని మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు.

# మహిళా బిల్లుకు ఓకే

న్యూఢిల్లీ: పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న మహిళా రిజర్వేషన్ల బిల్లు, డీలిమిటేషన్ బిల్లుపై కాంగ్రెస్ సంచలన నిర్ణయం తీసుకుంది. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు తెలిపిన కాంగ్రెస్.. డీలిమిటేషన్ బిల్లును మాత్రం వ్యతిరేకిస్తామని ప్రకటించింది. కాగా, దేశవ్యాప్తంగా నియోజక వర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లులకు రంగం సిద్ధమైంది. ఈ రెండు బిల్లులను ఏప్రిల్ 16 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టేందుకు కేంద్రం రెడీ అయింది.

ఈ క్రమంలో పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహాలు, బిల్లులకు మద్దతు ఇవ్వాలా వద్దా అనే అంశంపై చర్చించేందుకు కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి బుధవారంఢిల్లీలోని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే నివాసంలో భేటీ అయ్యింది. దాదాపు రెండు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో కూటమి నేతలు వివిధ అంశాలపై చర్చించారు. ఈ భేటీ అనంతరం ఖర్గే మీడియాతో మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ మద్దతు ఇస్తుందని తెలిపారు. మహిళా రిజర్వేషన్లపై అనాడైనా ఇనాడైనా కాంగ్రెస్‌ది ఒకటే స్టాండ్ అని పేర్కొన్నారు. డీలిమిటేషన్ పేరుతో కేంద్ర ప్రభుత్వం చేస్తోన్న ట్రిక్కులకు వ్యతిరేకమని.. మహిళా రిజర్వేషన్లు అంటూ దొంగ దారిలో డీలిమిటేషన్ అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. డీలిమిటేషన్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని.. పార్లమెంట్‌లో ఈ బిల్లుకు వ్యతిరేకంగా



ఓటేస్తామని కాంగ్రెస్ పార్టీ వైఖరిని తెలియజేశారు. డీలిమిటేషన్‌పై ఇండియా కూటమి పార్టీలు ఏకతాటిపై ఉన్నాయని తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసమే హడావుడిగా కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లులను ప్రవేశ పెడుతోందని ఆరోపించారు. డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా పార్లమెంట్ లో సమిష్టిగా పోరాడుతామని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఇండియా కూటమి అనుకూలంగానే ఉందని.. కానీ దానిని తీసుకువచ్చే విధానంపైనే అభ్యంతరాలు ఉన్నాయని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే పేర్కొన్నారు. రిజర్వేషన్ బిల్లుకు డీలిమిటేషన్‌ను ముడిపెట్టి కేంద్రం రాజకీయ కుతంత్రాలు చేస్తోందని ఆరోపించారు. రాజ్యాంగం లోని అధికారాలన్నింటినీ కార్యనిర్వాహక వర్గం తీసుకుంటోందన్నారు. కేవలం ప్రతిపక్ష పార్టీలను అణచివేయడానికే కేంద్ర ప్రభుత్వం ఇలా చేస్తోందన్నారు. నియోజకవర్గాల పునర్విభజన బిల్లుకు వ్యతిరేకంగా తామంతా పార్లమెంట్‌లో ఐక్యంగా పోరాడుతామని ఖర్గే పేర్కొన్నారు.

కనీసం జనగణన కూడా పూర్తి చేయకుండా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని విమర్శించారు. కొత్త జనాభా లెక్కల తర్వాతే డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని 2029 ఎన్నికల నుంచి అమలు చేసేందుకు 16వ తేదీ నుంచి 3 రోజులపాటు జరిగే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో సవరణలను చేపట్టనున్నారు. ఇందులో భాగంగా మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి వీలుగా ఇప్పుడున్న లోక్‌సభ స్థానాల గరిష్ఠ సంఖ్య (550)ని గరిష్ఠంగా 850 వరకూ పెంచాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ క్రమంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు డీలిమిటేషన్‌తో ముడిపెట్టడాన్ని ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి.

# మహిళాబిల్లు, పునర్విభజన చట్టం



## రెంటికీ లింకుపై విపక్షాల ఆందోళన

### పార్లమెంట్‌లో జరిగే చర్చతో తేలనున్న విషయం

న్యూఢిల్లీ: చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడానికి, నియోజకవర్గాల పునర్విభజనకు లింకు పెట్టడం ఎందుకని ప్రభుత్వాన్ని విపక్ష రాజకీయ పార్టీలు నిలదీస్తున్నాయి. ఇందులో కుట్ర కోణం దాగివుందని అంటున్నాయి. నేటినుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో ఇప్పటికే దీనిపై అనేక కోణాల్లో విమర్శలు వస్తున్నాయి. దక్షిణాదికి అన్యాయం జరగబోతోందని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, తమిళనాడు సిఎం స్టాలిన్ తదితరులు ఆరోపిస్తున్నారు. ఈ రెంటిని కలపడంపైనా మండిపడు తున్నారు. అలాగే ఇదే విషయమై సామాజిక ఉద్యమకారులు ప్రశ్నించారు. కేంద్రం ఎంపీలకు పంపిణీ
చేసిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై వివిధ పక్షాలకు చెందిన నాయకులు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ బిల్లులో మొత్తం లోక్‌సభ స్థానాలను గరిష్ఠంగా 850కి పెంచాలని ప్రతిపాదించినప్పటికీ వాటిని రాష్ట్రాల వారీగా ఏ ప్రాతిపాదికన అమలు చేస్తారన్న దానిపై స్పష్టత ఇవ్వకపోవడాన్ని ప్రతిపక్షాలు తప్పుబడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం అనధికారికంగా చెప్పినట్లు ఇప్పుడున్న సీట్లను 50శాతం పెంచితే అన్ని రాష్ట్రాల్లోనూ ఆ వాటా ప్రకారం పెరుగుతాయి. అలాకాకుండా ప్రస్తుతం అందుబాటులో ఉన్న తాజా జనాభా లెక్కల ప్రకారం... అంటే 2011 జనాభా లెక్కలను ఆధారంగా చేసుకుని నియోజకవర్గాలను పునర్విభజిస్తే కుటుంబ నియంత్రణ అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంటుందని వాదిస్తున్నారు. ఇది ఆందోళనకరంగా కనిపిస్తోందని దక్షిణాది రాష్ట్రాల ఎంపీలు పలువురు పేర్కొంటున్నారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలంటే నియోజవర్గాల పునర్విభజన చేయకతప్పదన్న అభిప్రాయాన్ని తప్పుపట్టారు. లోక్‌సభ, అసెంబ్లీల్లో ప్రస్తుతం ఉన్న స్థానాల సంఖ్యకు అనుగుణంగానే మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండు చేశారు. ఈ అంశంపై విస్తృతంగా చర్చలు జరపాలని ప్రతి ఒక్కరూ కోరుతున్నారు. ఇందుకు సంబంధించిన బిల్లు ముసాయిదా ప్రతులను ఇంతవరకు ఎంపీలకు ఇవ్వకపోవడాన్ని, ప్రజలకు అందుబాటులోకి తీసుకురాకపోవడాన్ని ప్రశ్నించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలంటే లోక్‌సభలో ప్రస్తుతం ఉన్న సీట్లను 543 నుంచి 850 వరకు పెంచాల్సిన అవసరం ఏముందని నిలదీస్తున్నారు. లోక్‌సభ సీట్లను 850కి పెంచితే అది ప్రపంచంలోనే అతి భారీ చట్ట సభ అవుతుందని అన్నారు. అది సభాకార్యకలాపాల నిర్వహణపై ప్రభావం చూపుతుందని తెలిపారు. గతంలో సభ ఏడాదిలో 150 రోజుల పాటు సభ జరిగేదని ఇప్పుడు 55 రోజులపాటు కూడా జరగడం లేదని గుర్తు చేశారు. రిజర్వేషన్లలో ఓబీసీలకు ఉప కోటా లేకపోవడాన్ని కొందరు ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్లలో కూడా రిజర్వేషన్ల గురించి అప్పుడే చర్చ మొదలయ్యింది. మొత్తంగా ఈ విషయంలో పార్లమెంటులో చర్చ జరిగితే తప్ప సరైన సమాధానం రాదు. అయితే 2011 జనాభా లెక్కల ప్రకారం అయితే పునర్విభజన పక్కన పెట్టాలని అంటున్నారు.

## దేశానికి దిశ చూపేలా బిల్లులపై చర్చించాలి !

చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన అంశాలపై పలు విమర్శలు వస్తున్నాయి. పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రాజకీయ పార్టీలతో పాటు, పౌరసమాజంలోనూ అనుమానాలు ఉన్నాయి. ఈ నెల 16 నుంచి పార్లమెంట్ మూడు రోజుల పాటు ప్రత్యేకంగా సమావేశం కాబోతున్నది. అందువల్ల ఈ విషయంలో అనుమానాలు నివృత్తి చేయాల్సి ఉంది. అనుమానాలు వ్యక్తం చేస్తున్న వారు, ఆందోళనలు చేస్తున్న వారు, విమర్శలు చేస్తున్న వారి అభిప్రాయాలకు విలువనివ్వాలి. పార్లమెంట్ వేదికగా సుదీర్ఘంగా చర్చించాలి. విపక్ష, స్వపక్ష నేతలు కూడా పరస్పర వివాదాల జోలికి పోకుండా ప్రజలకు అర్థమయ్యేలా సమగ్రంగా చర్చించాలి. అఖిలపక్ష సమావేశం కన్నా పార్లమెంటులో చర్చించడమే మేలు. ఎందుకంటే ఈ చర్చకు చట్టబద్ధత ఉంటుంది. అలాగే సభ్యుల సూచనలు, సలహాలకు విలువ ఉంటుంది. ఎఐ వినియోగం, సాంకేతికత పెరిగిన ప్రస్తుత కాలంలో ఈ విషయాలపై వాటి సాయం కూడా పొందితే మంచిది. పార్టమెంటులో సుదీర్ఘ ఉపన్యాసాలకు తావులేకుండా, పరస్పర విమర్శలకు చోటు లేకుండా ఈ రెండు అంశాలపై సమగ్రంగా చర్చించాలి. దీనివల్ల ప్రజలకు కూడా అవగాహ కలిగేలా ఉండాలి. రాజకీయపార్టీలు స్వార్థ రాజకీయాలను పక్కన పెట్టి, ఈ అంశాలపై ఓ ఏకాభిప్రాయం వచ్చేలా చూడాలి. ఎందుకంటే మహిళా రిజర్వేషన్ బిల్లు ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉంది. నిజానికి మొన్నటి సార్వత్రిక ఎన్నికలకు ముందే పార్లమెంట్ ముందుకు వచ్చింది. అప్పుడే ఇది చట్టంగా మారివుంటే బాగుండేది. కొత్తగా జనాభా లెక్కల తరవాత దీనిని అమలు చేస్తామని గతంలో బిల్లు ప్రవేశ పెట్టినప్పుడు ప్రభుత్వం చెప్పింది. ఇప్పుడు 2011 జనాభా లెక్కల ప్రకారం అమలు చేస్తే అన్యాయం చేసినట్లు అవుతుంది. 2029లో సార్వత్రిక ఎన్నికలు జరిగితే ప్రజాస్వామ్యం మరింతగా వికసిస్తుందని, బలోపేతం అవుతుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. విధాన నిర్ణయాల్లో మహిళలు ఎప్పుడైతే క్రియాశీలంగా వ్యవహరిస్తారో అప్పుడు వికసిత్ భారత్ దిశగా ప్రయాణం మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని 2029 ఎన్నికల నుంచి అమలు చేసేందుకు 16వ తేదీ నుంచి 3 రోజులపాటు జరిగే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో సవరణలను చేపట్టనున్న నేపథ్యంలో దేశంలోని మహిళలకు ప్రధాని ప్రత్యేకంగా లేఖ రాశారు. నిజానికి ఇప్పటికే మహిళల రిజర్వేషన్లు అమలు జరిగివుండాల్సింది. అనేక రంగాల్లో మహిళలు రాణిస్తున్నందున చట్టసభల్లోనూ వారి భాగస్వామ్యం పెరగాల్సిందే. చట్టసభల్లో వారి వాణి బలంగా వినిపిస్తే ప్రజాసామ్యం మరింత బలోపేతం అవుతుంది. అయితే లోక్‌సభ సీట్లు పెరిగితేనే మహిళల రిజర్వేషన్లు అమలు సులువవుతందని ప్రభుత్వ వాదనగా ఉంది. మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి వీలుగా ఇప్పుడున్న లోక్‌సభ స్థానాల గరిష్ఠ సంఖ్య 550ని గరిష్ఠంగా 850 వరకూ పెంచాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 2027 జనాభా లెక్కల నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ అందుకు సంబంధించి లెక్కలు వెలువడటానికి ఆలస్యమవుతుందన్న ఉద్దేశంతోనే ముందస్తు గా ఈ రాజ్యాంగ సవరణ బిల్లులను తీసుకొస్తున్నట్లు కేంద ప్రభుత్వం పేర్కొంది. దాని ప్రకారం వెళ్తే ప్రజాస్వామ్య పక్రియలో మహిళా భాగస్వామ్యం పెంచడంలో జాప్యం జరుగుతుందని అభిప్రాయపడింది. కేంద్ర ప్రభుత్వం ఏ జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోనేదీ ఈ బిల్లులో చెప్పలేదు. అయితే డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు కోసం ప్రతిపాదించిన బిల్లులో ఆ కమిషన్ ఏర్పాటయ్యే నాటికి అందుబాటు లో ఉన్న తాజా జనాభా లెక్కల ప్రకారం నియోజకవర్గాలను పునర్విభజించనున్నట్లు పేర్కొంది. అంటే దాని ప్రకారం ప్రస్తుతం అందుబాటు లో ఉన్న తాజా జనాభా లెక్కలు 2011వే కాబట్టి వాటి ప్రాతిపదికనే నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశముంది. 850 సీట్లను ఏ ప్రాతిపదికన పెంచబోయేదీ ఈ బిల్లులో స్పష్టత ఇవ్వకున్నా పార్లమెంటులో చర్చ సందర్భంగా ప్రభుత్వం చెప్పే అవకాశం ఉంది. అప్పుడు అన్ని రాష్ట్రాల్లో స్థానాలను 50శాతం పెంచుతామని చెబితే ఏయే రాష్ట్రాల్లో అసెంబ్లీ, పార్లమెంటు సీట్లు ఎన్ని పెరుగుతాయన్న దానిపై స్పష్టత వస్తుంది. ఆ రాష్ట్రాలకు వచ్చిన సీట్లను అంతర్గతంగా పునర్విభజించుకోవడానికి 2011 జనాభా లెక్కలు పనికొస్తాయి. అలా కాకుండా దేశం మొత్తాన్ని యూనిట్‌గా తీసుకొని 2011 జనాభా లెక్కల ఆధారంగానే పునర్విభజన చేపట్టాలని నిర్ణయిస్తే డీలిమిటేషన్ కమిషన్ అంతిమంగా నివేదిక ఇచ్చేంత వరకూ ఏ రాష్ట్రం లో ఎన్ని సీట్లు పెరుగుతాయన్న దానిపై స్పష్టత వచ్చే అవకాశం లేదు. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కమిషన్‌కు సహాయ పడటానికి ప్రతి రాష్ట్రం నుంచి 10 మందిని నియమిస్తారు. ఇందులో ఐదుగురు ఎంపీలు, ఐదుగురు ఎమ్మెల్యేలుంటారు. లోక్‌సభ సభ్యులను లోక్‌సభ స్పీకర్, ఎమ్మెల్యేలను అసెంబ్లీ స్పీకర్ నామినేట్ చేస్తారు. నియోజకవర్గాల పునర్విభజన కోసం రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్, సర్వేయర్ జనరల్ ఆఫ్ ఇండియా, వారి నామినీలను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులను, భౌగోళిక పరిస్థితులపై అవగాహన ఉన్న నిపుణులను, ఇతరత్రా అవసరమైన వారిని పిలిచి మాట్లాడే అధికారం ఈ కమిషన్‌కు ఉంటుంది. కమిషన్ సభ్యుల్లో భిన్నాభిప్రాయాలు ఏర్పడితే మెజారిటీ సభ్యుల అభిప్రాయం చెల్లుబాటవుతుంది. డీలిమిటేషన్ బిల్లులో ఈ కమిషన్ ఏర్పాటు కావడానికి ముందు అందుబాటులో ఉన్న తాజా జనాభా లెక్కల ప్రకారం నియోజక వర్గాల పునర్విభజన జరుగుతుందని చెప్పింది తప్పితే స్పష్టంగా ఫలానా జనాభా లెక్కల ప్రాతిపదికన అని చెప్పలేదు. 2027 జనాభా లెక్కల సేకరణ జరుగుతున్న తరుణంలో 2011 జనాభా లెక్కలను ఎలా ప్రాతిపదికగా తీసుకుంటారని ప్రతిపక్షాలు ప్రశ్నించే వీలుండటంతో ఆ దాడి నుంచి తప్పించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం తెలివిగా కమిషన్ ఏర్పాటయ్యే నాటికి ముందున్న జనాభా లెక్కల ప్రకారం ఈ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పినట్లు కనిపిస్తోంది. అయితే ఇవన్నీ ఒక పజిల్‌లలాగా కనిపిస్తున్నాయి. అందువల్ల పార్లమెంట్ చర్చకు విలువ ఉంటుంది. అఖిలపక్షం కన్నా పార్లమెంటులో చేస చర్చలకే ప్రాధాన్యం ఉంటుంది. విపక్షాలకు ఉన్న అనుమానాలను తీర్చాల్సిన బాధ్యత అధికార పక్షానిది.

# ఘనంగా హోమాలు,కళాశారాధన పూజలు

**రామసముద్రం,ఏప్రిల్ 15, మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలోని బజారు వీధిలో నూతనంగా నిర్మించిన ఆర్య వైశ్యకమ్యూనిటీ భవనంలో బుధవారం అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ఉదయం కమ్యూనిటీ భవనంలో పచ్చని తొరణాలు పలురకాల పుష్పాలతో అలంకరణ చేసి పూజా కార్యక్రమాన్ని వేద పండితులు కులశేఖర్ బటర్ అర్చకుల బృందం అనిల్ స్వామి, శ్రీనివాస్ ఆచార్ లు ఉదయం మహాగణపతి హోమం, నవగ్రహదోష నివారణ మహాచండి యజ్ఞం, కళశారాధన గణపతి హోమాలు ఘనంగా జరిపించారు. ఈ వేడుకల్లో ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వేదపండితులు కులశేఖర్ స్వామి వారు మాట్లాడుతూ ఈ మహా గణపతి హోమం, చండీ మహా యజ్ఞం సంకల్పించడానికి కారణం లోక కళ్యాణార్థం, ప్రజలు కుటుంబాల సౌఖ్యం, సంవృద్ధి సుఖం, సకలజీవుల సౌలభ్యం, కొరకు చేస్తున్న మహాయజ్ఞం అని అన్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్నా ఆర్యవైశ్య కుటుంబ సభ్యులకు అర్చకులు ఆశీర్వాదములతో దీవించి తీర్థప్రసాధాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా ఆర్య వైశ్య అధ్యక్షులు నరసింహులు శెట్టి,గౌరవ అధ్యక్షులు గబ్బురి సుదర్శన్ బాబు, ఆర్యవైశ్య యువజన సంఘం మహిళమండలి అధ్యక్షురాలు డి. సుబ్బలక్ష్మి, సభ్యులు,ఆర్య వైశ్య యువజన అధ్యక్షులు జై కుమార్, యువజన సభ్యులు శ్రీనివాస్ జ్యులరీష్ శ్రీనివాసులు శెట్టి, లక్ష్మికాంత రాజు(చిన్ని) గబ్బురిబదిరీనాథ్, భాస్కర్ గౌడ్, కోలా హరినాథ్ రెడ్డి కొండూరు కృష్ణా రెడ్డి గబ్బురి మధుసూదన్,హార్డ్ వేర్ రమేష్, సురేష్,మధు సుబ్రహ్మణ్యం గణపతి, పుంగనూరు ఆర్యవైశ్య వైస్ ప్రెసిడెంట్ రెడ్డి భాస్కర్, పుంగనూరు ఆర్య వైశ్య కమిటీ సభ్యులు గాజుల సుబ్రహ్మణ్యం, మాకం సుబ్రహ్మణ్యం శెట్టి, దినేష్ శెట్టి, అయ్యప్ప, మణికంఠ, వెంకటేష్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారికోసం ఆర్యవైశ్య కుటుంబ సభ్యులుచే అన్న దానవితరణ చేశారు.

# రైసింగ్ రామగుండంకు ప్రతి ఒక్కరూ కదలి రావాలి

**గోదావరిఖని,ఏప్రిల్ 15,మన సాక్షి:**



రైజింగ్ రామగుండం గా పేరు తీసుకువచ్చేశీదుకు మేము సైతం అంటూ ప్రతి ఒక పౌరుడు కదలి రావాలని రామగుండం శాసన సభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగశీగా 9వ డివిజన్ లో రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామితో కలిసి బుధవారం వార్డు సందర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నగరాన్ని ఒక స్వచ్ఛమైన అద్భుత నగరంగా తీర్చిదిద్దడం పౌరుల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని అన్నారు. నగరంలోని నాలాల పూడిక తీత ఒక దశాబ్ద కాలంగా చేపట్టడం జరగలేదని అన్నారు. ప్రస్తుతం రామగుండం నగర పాలక సంస్థకు సమర్థత ,అనుభవం కలిగిన పాలక వర్గం ఏర్పడిన క్రమంలో శానిటేషన్ తో పాటు అన్ని సమస్యలు తీరిపోతాయని అన్నారు.వర్షాకాలంలో వరద ముప్పుతో పాటు దుర్గంధం నుండి ప్రజలు పడుతున్న ఇబ్బందులు నివారించడానికి పూర్తి స్థాయిలో కాంక్రీట్ కాలువ నిర్మాణం త్వరలో చేపడతామని అన్నారు. ఊరంటే రామగుండంలా ఉండాలి అనే విధంగా ఈ నగరాన్ని రూపుదిద్దు కుందామని అన్నారు. రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ కాలువ లో చెత్త వేయకుండా ప్రజలు సహకరించాలని కోరారు. మునిసిపల్ సిబ్బందికి చెత్త ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, స్థానిక కార్పొరేటర్ తాళ్లపెల్లి యుగంధర్ తో పాటు పలువురు కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకట స్వామి, ఇ ఇ పి వి రామన్, టి పి ఎస్ నవీన్ , ఎ ఇ జమీల్ , సానిటరీ ఇన్స్పెక్టర్ రంగు నాగ భూషణం, సూపర్ వైజర్ రవి కుమార్ , ఎలక్ట్రికల్ ఎ. ఇ. రాంజీ , వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యంగా విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

**నాచారం,ఏప్రిల్ 15,మన సాక్షి:**



రాష్ట్రంలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకుండా, వారిని చిన్నచూపు చూస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ తీరు దురదృష్టకరమని ఉస్మానియా యూనివర్సిటీ దివ్యంగా విద్యార్థులు అన్నారు. విద్య ఉద్యోగ అంశాలలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఓయూ ఆర్ట్స్ కళాశాలలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులు మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీతో పాటు తెలంగాణలోని అన్ని విశ్వవిద్యాలయంలో దివ్యాంగ విద్యార్థులకు సరైన అవకాశాలు కల్పించాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో అధికారంలోకి వస్తే అదే నెల నుంచి దివ్యాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచుతామని, రాష్ట్రంలో దివ్యాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని చెప్పి హామీలు నెరవేర్చలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి ఓట్లు కొల్లగొట్టి గద్దెనెక్కారన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో చేర్చిన దివ్యాంగుల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు సాధన సమితి చైర్మన్ చెరుకు నాగభూషణం, మోరిగాడి నరసింహ గౌడ్, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు మక్కా ఉపేందర్, డాక్టర్ అ అశోక్, పరిశోధక విద్యార్థి ఆంజనేయులు గౌడ్, మారవేణి చంద్రశేఖర్, బుచ్చి రాములు, వేణు గౌడ్, ధనమ్మ, కరుణాకర్, వెంకటేష్, జగన్ వెంకట్ తదితర దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పై మానవహారం..!

**- రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత**

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 15, మన సాక్షి :**



ఆరైవ్ ఆలివ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని సావర్కర్ (ఓల్డ్ బస్టాండ్) చౌరస్తాలో విద్యార్థులతో కలిసి నారాయణపేట పోలీసులు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు మానవహారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమాన్ని నారాయణపేట సీఐ శివశంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్టీవో మేఘా గాంధీ పాల్గొన్నారు. అనంతరం ఓల్డ్ బస్టాండ్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి ప్రజలకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించగలమని తెలిపారు.రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం, వేగం, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘన వల్ల జరుగుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం ప్రాణాలను రక్షించే ముఖ్యమైన సాధనాలు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తామని, ఇతరులను కూడా చైతన్యపరుస్తామని ప్రతిజ్ఞ చేశారు. అరివ్ ఆలివ్ కార్యక్రమం ప్రధాన లక్ష్యం రోడ్డు ప్రమాదాలను తగ్గించడం ప్రజల్లో భద్రతపై అవగాహన పెంపొందించడం అని అధికారులు తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో మేఘ గాంధీ, ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య, ఎస్సై 2 గాయత్రి, పోలీస్ సిబ్బంది, అధికారులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ పంట సాగు పై అవగాహన సదస్సు

**కొడంగల్,ఏప్రిల్ 15,మన సాక్షి:**



కొడంగల్ నియోజకవర్గం బొమ్రాస్పేట్ మండలం కేంద్రం రైతు వేదికలో ఆయిల్ ఫామ్ పంట సాగుపై పామ్ ఆయిల్, ఫ్యాట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ పంట సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఉద్యన అధికారి సత్తార్, సురేందర్ నాథ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆయిల్ ఫామ్ పంటను ప్రభుత్వం ప్రధానత్యా ఇస్తుందని అన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీలు మార్కెటింగ్ ఆదాయ మార్గాల వంటివి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి సత్తార్, సురేందర్ నాథ్, కొడంగల్ ప్రత్యేక అధికారి కాడ వెంకటరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, ఈకో ఫామ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ సోనీ, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక రవాణాకు అనుమతులు తప్పనిసరి

**ఇసుక అక్రమ రవాణా కు చెక్ పెట్టాలి**
**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 15, మన సాక్షి :**




నారాయణపేట జిల్లాలో గుర్తించిన ఇసుక రీచ్ లతో పాటు రెవెన్యూ, వాటర్ షెడ్ పరిధిలోని చెక్ డ్యాం ల వద్ద నుంచి ఇసుక రవాణా చేసేందుకు అనుమతులు తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ స్పష్టం చేశారు.ఇసుక అక్రమ రవాణాకు చెక్ పెట్టాలని అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి కలెక్టర్ అధ్యక్షతన డి.ఎల్.ఎస్.సి ( డిస్టిక్ లెవెల్ స్యాశీడ్ కమిటీ) సమావేశం గూగుల్ మీట్ ద్వారా జరిగింది. వీసీ హాల్ నుంచి కలెక్టర్ తో పాటు జిల్లా అదనపు కలెక్టర్లు ఫణీంద్ర రెడ్డి, శ్రీను, భూగర్భ జల వనరుల శాఖ ఏ డీ రవి, కలెక్టరేట్ ఏ వో శ్రీధర్, మిషన్ భగీరథ ఎస్. ఈ. రంగారావు, ఇరిగేషన్ అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక తరలింపు విషయంలో మైనింగ్, రెవెన్యూ, భూగర్భ జల శాఖ, సర్వే ల్యాండ్, నీటి పారుదల, వ్యవసాయ శాఖల అధికారుల నివేదికలు, అభిప్రాయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఇరిగేషన్, నీటి జల వనరుల శాఖ ఏ డీ ని ప్రశ్నించారు. మాగనూరు మండలంలోని 5 ఇసుక రీచ్ లు, ఉట్కూర్ మండలంలో 2, మక్తల్ లో రెండు, ధన్వాడ గోటూరు, కొత్తపల్లి, లింగాల చేడ్ రీచ్ ల నుంచి ఇసుక రవాణా కు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని మైనింగ్ ఏడి వివరించారు. గుర్తించిన ప్రాంతాల నుంచి నిబంధనల మేరకు ఇసుక రవాణా కు అనుమతులు ఇవ్వాలని, ఆయా ప్రాంతాలలో సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలన చేసి, పారదర్శక మైన నివేదికలను ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో ఒకరిద్దరు తహసీల్దార్ల పనితీరు పై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. గూగుల్ మీట్ లో ఆయా మండలాల

తహసీల్దార్లు, సిఐలు, ఎస్.ఐ లు,కలెక్టరేట్ లోని సంబంధిత సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయా కళాదినోత్సవం



**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 15, మన సాక్షి :**

భారతీయ సంస్కృతి సాంప్రదాయాన్ని కాపాడుతు కనుమరుగవుతున్న కళలలకు జీవం పోస్తూ కళలను కాపాడుతున్న మార్గ దర్శకులు కళా కారులని నేటి యుగంలో పసితనం నుండే చిన్నారులకు చదువు తోపాటు కళలు నేర్పించి దేశ సంస్కృతిని కాపాడాలని టిడిపి రాష్ట్ర నాయకుడు ఓం ప్రకాష్ ముదిరాజ్ టివి, రేడియో గాయకుడు సంగనర్సింహులు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రాగమయి నృత్య సంగీత శిక్షణ కేంద్రంలో జాతీయ కళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు సరస్వతిమాత, నట రాజస్వామి చిత్రపటాలకు పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీ, ఎస్పి బాలు ఫ్యాన్స్ ఆధ్వర్యంలో నృత్య శిక్షకులు మల్లేష్, సీతార్ శిక్షకురాలు సువర్ణ సీనియర్ గాయకులు సంగ నర్సింహులును శాలువ జ్ఞాపికలతో సత్కరించి మిఠాయి లను పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ఎస్పి బాలు ఫ్యాన్స్ రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నరు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం



**బీర్కూర్,ఏప్రిల్ 15, మన సాక్షి:**

బీర్కూర్ మండలంలో తిమ్మాపూర్ గ్రామం వద్ద వారం క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అసిఫ్ అనే వ్యక్తికి బీర్కూర్ ప్రముఖ వైద్యుడు, బీర్కూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సీతాలా రమేష్ మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రమాదంలో గాయపడిన బాధితుడు చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం అబ్దుల్ నైమ్ అనే వ్యక్తి ద్వారా తెలుసుకున్న డాక్టర్ రమేష్ వెంటనే స్పందించారు. తన యొక్క వాట్సాప్ స్టేటస్ ద్వారా బాధితుడి చికిత్సకు సహాయంగా రూ.14,500 (పద్నాలుగు వేల ఐదు వందల రూపాయలు) ఆర్థిక సహాయం అందించారు. ఈ సహాయం బాధితుడి కుటుంబానికి ఎంతో ఉపశమనం కలిగించింది.డాక్టర్ రమేష్ చేసిన ఈ సేవను స్థానిక ప్రజలు, ఆసిఫ్ మిత్రులు, కుటుంబలు సభ్యులు ప్రశంసిస్తూ, ఆయన మనస్ఫూర్తిగా చేసిన సహాయం ఇతరులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, ఆసిఫ్ యొక్క మిత్రులు పాల్గొన్నారు.

# కో-ఆప్షన్ సభ్యుల రేసులో 13 మంది అభ్యర్థులు

**ఆమనగల్లు,ఏప్రిల్ 15మన సాక్షి :**



ఆమనగల్లు మున్సిపాలిటీలో నాలుగు కో-ఆప్షన్ సభ్యుల పదవుల కోసం బుధవారం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ అధికారికంగా ముగిసింది.రెండు మైనారిటీ రెండు జనరల్ స్థానాలకు మొత్తం పదమూడు మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. మున్సిపాలిటీ కమిషనర్ శంకర్ నాయక్ పర్యవేక్షణలో అభ్యర్థుల దరఖాస్తుల స్క్రూటినీ పూర్తి కానుంది.నిర్వహించే ప్రత్యేక సమావేశంలో కో-ఆప్షన్ సభ్యుల ఎంపికను ఖరారు చేస్తామని కమిషనర్ స్పష్టం చేశారు.ఈ ఎన్నికల ప్రక్రియపై స్థానిక రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

# విద్యుత్ ఆర్టిజన్స్ న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలి

**గొదవరిఖని ఎప్రిల్ 15,మన సాక్షి:**



రామగుండం గత వారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు చేస్తున్న న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు రామగుండం మండలం మల్యాల పల్లి విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో విద్యుత్ ఆర్టిజన్స్ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెలో ఆయన పాల్గొని మద్దతు పలికారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఆర్టిజన్స్ కు ప్రకటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆర్టిజన్ కార్మికుల చిన్నచిన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గతంలో సీఎం కేసిఆర్ ప్రభుత్వంలో వీరి సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం రెండున్నర ఏళ్ల నుంచి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎండ విద్యుత్ శాఖ మంత్రిగా ఉన్న భట్టి విక్రమార్క పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో భట్టి విక్రమార్క పాదయాత్ర చేసిన సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. అదేవిధంగా పర్మనెంట్ ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాలైన రూల్స్, రెగ్యులేషన్స్, బెనిఫిట్స్ అందజేయాలని పేర్కొన్నారు.ఇంక ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి ఎండీ జాహిద్ పాషా, బూరుగు వంశీకృష్ణ, అల్లీగణేష్ నడిపెల్లి సాయి, నూతి రాజకుమార్ తో పాటు జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులుతో పాటు ఆర్టిజెన్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# భూగర్భ జలాల సంరక్షణ అందరి బాధ్యత

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 15, మన సాక్షి :**



జిల్లాలో భూగర్భ జలాలను సంరక్షించుకోవడం అందరి బాధ్యత ఆని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో బుధవారం భూగర్భ జల శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన భూగర్భ జలాల వినియోగం – సంరక్షణ పై జిల్లా అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో భూగర్భజ లాల భూగర్భ జలాల వివరములు,భూగర్భ జలాల లభ్యత, వినియోగం, వర్గీకరణ, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో వర్షపు నీటి సేకరణ, నీటి సంరక్షణ నిర్మాణాలు– నిర్వహణ పై కలెక్టర్ చర్చించారు. భూగర్భ జల వనరుల శాఖ ఏ డీ రవి మాట్లాడుతూ భూగర్భ జలాల లభ్యత, వినియోగం, మండలాల వారీగా వర్గీకర ణను, నీటి ప్రాముఖ్యతనుతెలియజేశారు. వ్యవసాయా నికి భూగర్భజల వనరులపై ప్రధానంగా ఆధారపడటం తగ్గించుకోవాలని పరిమితంగా వినియోగించుకోవాలని కోరారు. నీటిని సృష్టించలేం కానీ సంరక్షించుకోగలం అనే విషయాన్ని గుర్తుంచు కోవాలని, ఇష్టారాజ్యంగా భూగర్భజలాల్నివెలికితీయడం కాకుండా వాన నీటిని సాధ్యమైనంత వరకు భూమిలో ఎక్కువగా లోపలి ఇంకింప చేసే విషయాలపై దృష్టి పెట్టాలని నీటి సంరక్షణ మనఅందరి సామాజిక బాధ్యత అన్నారు. అనంత రం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా నారాయణపేట జిల్లా క్రియాశీలక భూగర్భ జల వనరులు పుస్తకం విడుదల చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఫణీంద్ర రెడ్డి, శ్రీను, సీపీవో ఖాఫువాహన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జిఎం ఇండస్ట్రీస్ రామలింగేశ్వర గౌడ్, భూగర్భ జల వనరుల శాఖ అధికారులు నరేష్, వెంకన్న పాల్గొన్నారు.

# దేవునిగుట్టతండాలో జల మహోత్సవ ర్యాలీ

**తుంగతుర్తి, ఏప్రిల్ 15,మన సాక్షి:**



మండల పరిధిలోని దేవునిగుట్టతండాలో మిషన్ భగీరథ అధికారుల ఆధ్వర్యంలో జల్ మహోత్సవ ర్యాలీ బుధవారం నిర్వహించారు. ప్రభుత్వం ఎంతో ఖర్చు పెట్టి మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు మంచినీటిని అందిస్తున్నట్లు సర్పంచ్ స్వాతి భాస్కర్ తెలిపారు. అనంతరం ప్రజలకు బోరు నీళ్లు, మిషన్ భగీరథ నీళ్లు, ఆర్వో వాటర్ పై టెస్టింగ్ చేసి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఈ శ్రీనివాసరావు, డీఈ రమేష్, ఏఈలు చిన్నినాయక్, అశోక్, పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్, ఉప సర్పంచ్ సుశీల, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రోడ్డు భద్రత వారోత్సవాల పై అవగాహన

**అర్వపల్లి, ఏప్రిల్ 15,మన సాక్షి:**



ప్రజా పాలన ప్రగతి నివేదికలో భాగంగా అర్వపల్లి పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రత వారోత్సవాలపై అవగాహన కల్పించినట్లు అర్వపల్లి ఎస్సై ఈట సైదులు తెలిపారు.బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించి వైట్ జంక్షన్ లో మానవహారం ఏర్పాటు చేసి మాట్లాడారు. త్రిబుల్ రైడింగ్ చేయడం, హెల్మెట్, సీట్ బెల్ట్, లేకపోవడం,మద్యపానం సేవించి వాహనాలు నడిపితే ఏ విధంగా ప్రమాదం జరుగుతాయి అనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు.నేటి బాలలే రేపటి పౌరులు విద్యార్థులు రోడ్డు భద్రతపై పూర్తి విషయాలు తెలుసుకుంటే భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు జరగమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, వ్యాయామ ఉపాధ్యాయులు పి మల్లేష్, పోలీస్ సిబ్బంది, రవి సుధీర్ సతీష్ మహేష్ శ్రీనివాస్ రమణ గోపయ్య సోమయ్య పాల్గొన్నారు.

# చదువుల తల్లికి సత్కారం

**అర్వపల్లి,ఏప్రిల్ 15,మన సాక్షి:**



చదువులో ఉన్నతమైన ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులు, తెచ్చుకున్న, మండల కేంద్రానికి చెందిన, మామిడి భవాని ముదిరాజ్ కు భవిష్యత్ లో ఉన్నతమైన ఉద్యోగం వస్తుందని అర్వపల్లి గ్రామ సర్పంచ్, చలంచర్ల విద్యాసాగర్ అన్నారు.బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నాలుగో వార్డ్ సభ్యులు మామిడి మల్లేష్ ముదిరాజ్ కూతురు మామిడి భవాని ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలలో 440 మార్కులకు గాను 437 మార్కులు సాధించి తన ప్రతిభను కనబరిచినట్లు తెలిపారు. ఆమెకు గ్రామపంచాయతీ సర్పంచ్, పాలక మండలి సభ్యులు, ఘనంగా సత్కరించి సన్మానం చేసి ఐదు వేల రూపాయలు నగదు అందజేశారు.భవిష్యత్తులో ఉన్నతమైన చదువు చదువు కోనుటకుతన వంతు సహాయంగా సహకారం అందిస్తారని, అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, ఉప సర్పంచ్ మామిడి శ్రీనివాస్ ముదిరాజ్, సభ్యులు, సాయిని వీరస్వామి, లింగంపల్లి సైదులు, అంకిరెడ్డి ప్రవీణ్, మామిడి మల్లేష్, చిన్నపాక మానస, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బైరబోయిన మహారాజు ముదిరాజ్,సంతోష్, కొప్పోజ్ వెంకన్న, బందే ల అర్వపల్లి, పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న ఆశా కార్యకర్త నాగమ్మ..!

**అర్వపల్లి,ఏప్రిల్ 15,మన సాక్షి:**



పది రూపాయల కొరకు పక్క మనిషి ప్రాణం తీస్తున్న ఈ రోజులలో మూడున్నర తులాల బంగారాన్ని తిరిగి వారికి ఇచ్చిన ఆశ కార్యకర్త, నిజాయితీని మెచ్చుకొని తన కార్యాలయంలో ఘనంగా సన్మానించిన సంఘటన మండల పరిధిలో బుధవారం జరిగింది. మండల వైద్యాధికారి డాక్టర్ భూక్య నగేష్ నాయక్, సామాజిక వైద్యాధికారి మాలోతి బుచ్చి నాయక్, ఆసుపత్రిలో ఆశా కార్యకర్త బోయపల్లి నాగమ్మను ఘనంగా సన్మానించి మాట్లాడారు.జాజిరెడ్డిగూడెం కేంద్రంలో ఆశా కార్యకర్తగా పనిచేస్తున్న బోయపల్లి నాగమ్మ , గ్రామంలో తన విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో దాదాపు 5 లక్షల రూపాయల విలువైన బంగారు పుస్తెలతాడు రోడ్డుపై దొరికినట్లు తెలిపారు. తన భర్త బోయపల్లి వీరన్న ను సంప్రదించి ఎవరి వస్తువు అయితే పోయినదో గ్రామంలో విచారించి వారికి అప్పగించినట్లు తెలిపారు. నిజాయితీతో వస్తువు తిరిగి అప్పగించిన నాగమ్మను ఆసుపత్రి సిబ్బంది,ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ బోడ సునీత, శ్యామల, జ్యోతి, నీరజ, పాల్గొన్నారు.

**బాలికలకు టీకా ప్రారంభం:**అర్వపల్లి మండల కేంద్రంలోని ఆసుపత్రిలో 14 సంవత్సరాలు నిండిన బాలికలకు వ్యాక్సిన్ వేయడం ప్రారంభించినట్లు తెలిపారు. మహిళలకు గర్భస్థ క్యాన్సర్, రాకుండా ఈ టీకాల ద్వారా జరుగుతుందని తెలిపారు.

# కార్మిక చట్టాలను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం



**పెన్ పహాడ్,ఏప్రిల్ 15,మన సాక్షి:**

కార్మిక చట్టాలను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి మారాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం సింగిరెడ్డిపాలెం పెన్పాడు గ్రామాలలో జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల నిర్లక్ష్య ధోరణితో కార్మిక హక్కులను వారు ఎంతో కాలంగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా ఈ చట్టాలను తీసుకురావడంతో కార్మిక కుటుంబాలు వీధిన పడే పరిస్థితి వచ్చింది . ప్రతి కార్మికునికి వివిధ రంగాలు పని చేసే ప్రతి కార్మికులకి కనీస వేతన 25 వేల రూపాయలు వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం ఉద్యోగ భద్రత కల్పించాలని లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తాయని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వివిధ రంగాల కార్మికులు శ్రావణి. సరస్వతి సుజాత విగ్నేష్ మహబూబా.లక్ష్మయ్య .కలమ్మ .ఇందిరా పాల్గొన్నారు.

# పంట మార్పిడిలో భాగంగా కూరగాయలు సాగు చేయాలి

**సూర్యాపేట,ఏప్రిల్ 15,మన సాక్షి:**



పంట మార్పిడిలో భాగంగా రైతులు కూరగాయల పంటలను సాగు చేసినట్లు అయితే అధిక ఆదాయం పొందవచ్చు అని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి తీగల నాగయ్య అన్నారు. సూర్యాపేట సంయుక్త కలెక్టర్ కార్యాలయంలో బుధవారం కూరగాయలు సాగు పైన ఉద్యాన వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అయినా మాట్లాడుతూ. వరి, పత్తి, మొక్కజొన్న, పం టలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్, పండ్లు, కూరగాయలు, మునగ, పూలు, మల్బరీ, తేనెటీగల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం మొదలైన మార్కెట్ డిమాండ్ ఉన్న వాటిని సాగు చేసేందుకు గాను పలువురిని ఎంపిక చేసి ఇటీవల కొండా లక్ష్మ ణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలో రాష్ట్ర స్థాయిలో శిక్షణ ఇచ్చారని తెలిపారు. ఉద్యాన వలం టీర్లు కూరగాయలు, ఆయిల్ పామ్, మునగ,తదితర మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు లో తోటి రైతులకు స్వచ్ఛందంగా సహాయ, సహ కారాలు అందిస్తారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు సద్వినియోగం చేసుకొని కూరగాయల సాగును ఎక్కువ విస్తరణం లో చేయాలన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త సి హెచ్ నరేష్ గౌడ్ మాట్లాడుతూ తక్కువ మొత్తాదులో ఎరువులు, పురుగు మందులు వాడాలని,రైతులు నీటి, భూసార పరీక్షలు చేయించుకోవాలని, ప్రకృతి సేద్యం అవలంభించాలని సూచించారు. కార్యక్ర మంలో ప్రాంతీయ ఉద్యాన అధికారులు కే స్వాతి, పై అనిత, ప్రదీప్తి, ప్రమిత , ఉద్యాన విస్తరణ అధికారులు, రంగు ముత్యంరాజు, సుధాకర్ రెడ్డి, అనిల్, లింగారెడ్డి, ఇస్మాయిల్, రాము, ప్రభాకర్, రైతులు సౌనయ్య, శ్రీరాములు, హుసేన్ బాబురావు అప్పి రెడ్డి, మల్లయ్య పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత వారోత్సవాలలో చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డే..!

**గరిడేపల్లి,ఏప్రిల్ 15,మన సాక్షి:**



మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా చిల్డ్రన్స్ రోడ్డు సేఫ్టీ డే కార్యక్రమం.రోడ్డు భద్రతా నియమాలు పట్ల అవగాహన కలిగేలా విద్యార్థులచే మానవహారం నిర్వహించిన గరిడేపల్లి పోలీస్.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమాలు మూడవ రోజున చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డే భాగంగా గడ్డిపల్లి జిల్లా పరిషత్ పాటశాల విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాల పట్ల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ స్రవంతి,ఎంపీడీవో సరోజ ఎంఈఓ శత్రు నాయక్ ఏవో ప్రీతమ్ కుమార్,సర్పంచ్ మా శెట్టి నాగలక్ష్మి శ్రీహరి,ఉపాధ్యాయులు రామకృష్ణ నిర్వహించి రోడ్డు నియమాల పట్ల అవగాహన కల్పించారు. చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డే. కార్యక్రమం ద్వారా విద్యార్థులకు రోడ్డు నియమాల పట్ల రహదారి వినియోగం పట్ల పాటించాల్సిన జాగ్రత్తల పట్ల తల్లిదండ్రులకు తెలియజేయాల్సిన అంశాల పట్ల వివరించడం జరిగింది. మానవ తప్పిదాల వల్ల అధిక రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ డిఫెన్స్ డ్రైవింగ్ చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని ఎస్ ఐ చల్లి కంట్టి నరేష్ మాట్లాడుతూ. నేటి బాలలు రేపటి పౌరులు, రోడ్డు ప్రమాదాలు సంభవించి ఏ ఒక్క యువత అర్ధంతరంగా మరణించకూడదు. తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలకు తీసుకు వెళ్ళేటప్పుడు తీసుకు వచ్చేటప్పుడు తప్పకుండా ద్విచక్ర వాహనంపై ఉన్నవారు హెల్మెట్స్ ధరించాలి. కార్లు ఇతర వాహనాల్లో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలి. హెల్మెట్ వినియోగము సీట్ బెల్ట్ వినియోగం గురించి పిల్లలు తల్లిదండ్రులకు వివరించాలి అని తెలిపారు.

# ఘనంగా ఎడ్ల పందాల పోటీలు



**చింతపల్లి. ఏప్రిల్ 15,మన సాక్షి:**

చింతపల్లి మండల పరిధిలోని మోదుగుల మల్లేపల్లి గ్రామంలో గత వారం రోజుల నుండి శ్రీ శ్రీ కూర్మాచల సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం పది టన్నుల రాయిని లాగేందుకు ఎడ్ల పందాలను నిర్వహించారు. ఈ ఎడ్ల పందాల పోటీల కోసం వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసి. ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొదటి బహుమతిని ముత్యాల శంకర్ యాదవ్ వెంకటాపురం,ద్వితీయ బహుమతిని మండల శీను కాల్వపల్లి,తృతీయ బహుమతిని ముత్యాల నాగరాజు వెంకటాపురం, నాలుగవ బహుమతిని మాన్య నాయక్ సాగర్ తిరుమలగిరి హాలియా, అయిదవ బహుమతిని పిల్లి వెంకటయ్య అనుముల గ్రామం ఎడ్ల పందాల పోటీదారులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు పాల్గొని ఈ పోటీలను తిలకించారు. చింతపల్లి మండలంలో మొదటిసారిగా ఈ ఎడ్ల పందాల పోటీలు నిర్వహించడం చెప్పుకోదగ్గ విషయమని స్థానిక సర్పంచ్ ముద్దం మల్లేష్ గౌడ్ పేర్కొన్నారు, దీంతోపాటు క్రికెట్ క్రీడా కార్యక్రమాలు కూడా నిర్వహించామని వారు వివరించారు. ఈ బ్రహ్మోత్సవ కార్యక్రమాలకు విచ్చేసి విజయవంతం చేసిన ప్రతి ఒక్క భక్తునికి ప్రత్యేక కృతజ్ఞతాభి వందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ముద్దం మల్లేష్ గౌడ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు ముద్దం కృష్ణయ్య గౌడ్, గండు శ్రీను, జంపాల శ్రీనాథ్ శ్రీకాంత్, కొలుకులపల్లి కృష్ణయ్య చందూరు అంజయ్య,రాయి దాత అణుగుల వెంకటయ్య, గడిగ రాజు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి

**సూర్యాపేట,ఏప్రిల్ 15,మన సాక్షి:**




కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రగాని నాగన్న గౌడ్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఐఎన్ టియుసి జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం 4 కోడ్ లుగా విభజించి కార్మిక హక్కులను కాల రాసిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేలా మార్పులు చేస్తుందని విమర్శించారు. సూర్యాపేట జిల్లాలో ఐఎన్టీయూసీ అనుబంధ సంఘాలు 78 ఉన్నాయని అన్నారు. సూర్యాపేట జిల్లాలో ఇప్పటికీ మేము 80 వేల మెంబర్ షిప్పులను ఏర్పాటు చేశామని అన్నారు.ఒక్కొక్క నియోజకవర్గానికి 20వేల మెంబర్షిప్పులను మేము ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. బీజేపీ కార్మిక వ్యతిరేక పాలనకు నిరసనగా ఐ ఎన్ టి యు సి అనేక పోరాటాలు చేసిందన్నారు. ఐ ఎన్ టి యు సి ని ని కార్మికులు ఆదరించాలన్నారు. విరాంజీ హఠావో గాంధీ బచావో పేరుతో ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి పట్టణ అధ్యక్షుడు రెబల్ శ్రీను, జానీ మియా, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాసర్ల శ్రీనివాస్, దశరథ రెడ్డి, మనోజ్ రెడ్డి, గురువయ్య, రాము, రామకృష్ణ,ముక్కంటి శ్రీనివాస్, రాంబాబు, సీత, జ్యోతి, కళమ్మ, సాయి, హమీద్, తదితరులు పాల్గొన్నారు.

# గుర్రంపోడులో రోడ్డెక్కిన అన్నదాత..!



**ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం**

**బస్తాకు రెండు కిలోల కోతపై రైతుల ఆగ్రహం**

**గుర్రంపోడు, ఏప్రిల్ 15,మన సాక్షి :**

నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతులు కన్నెర్రజేశారు.ఐకేపీ సెంటర్లు తెరిచినా ఇప్పటివరకు గుర్రంపోడు మండల కేంద్రంలో ఒక్క గింజ కూడా కొనలేదని ఆరోపిస్తూ బుధవారం నల్లగొండ - దేవరకొండ రహదారిపై బైఠాయించారు.ఒకవైపు కొనుగోళ్లలో జాప్యం జరుగుతుంటే,మరోవైపు నిర్వాహకులు బస్తాకు రెండు కిలోల కోత విధిస్తామని చెప్పడంపై రైతులు మండిపడ్డారు. దళారులు, మిల్లర్లు కుమ్మక్కై తమను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సంఘటనా స్థలానికి చేరుకున్న ఏఓ, ఎంఆర్ఓలను రైతులు నిలదీయగా వారు సమాధానం చెప్పలేక మౌనం వహించారు. తక్షణమే కొనుగోళ్లు ప్రారంభించి, అక్రమ కోతలను అరికట్టాలని అన్నదాతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు,రైతులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత వారోత్సవాలు



**తుంగతుర్తి,ఏప్రిల్ 15, మన సాక్షి:**

తుంగతుర్తి నియోజకవర్గం తుంగతుర్తి మద్దిరాల నూతనకల్ మండలాలలోఅరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా చిల్డ్రన్స్ రోడ్డు సేఫ్టీ డే కార్యక్రమం రోడ్డు భద్రతా నియమాలు పట్ల అవగాహన కలిగేలా విద్యార్థులచే మానవహారం నిర్వహించిన మద్దిరాల పోలీస్.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమాలు మూడవ రోజున చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డే భాగంగా తుంగతుర్తి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాటశాల విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాల పట్ల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సిఐ నరసింహారావు, ఎస్ఐ క్రాంతి విద్యార్థులతో మానవహారం నిర్వహించి రోడ్డు నియమాల పట్ల అవగాహన కల్పించారు. చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డే. కార్యక్రమం ద్వారా విద్యార్థులకు రోడ్డు నియమాల పట్ల రహదారి వినియోగం పట్ల పాటించాల్సిన జాగ్రత్తల పట్ల తల్లిదండ్రులకు తెలియజేయాల్సిన అంశాల పట్ల వివరించడం జరిగింది. మానవ తప్పిదాల వల్ల అధిక రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ డిఫెన్స్ డ్రైవింగ్ చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని సిఐ నరసింహారావు తెలిపారు.

# ప్రయాణ సమయంలో రోడ్డు నియమాలు పాటించండి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**సూర్యాపేట,ఏప్రిల్ 15,మన సాక్షి:**




ప్రయాణ సమయంలో తల్లితండ్రులు రోడ్డు నియమాలు పాటించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తల్లితండ్రులకు సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట పట్టణ సూర్యాపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమం 3వ రోజు సూర్యాపేట పట్టణం లో గల సిటీ టాలెంట్ హై స్కూల్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ హాజరయ్యారు. రహదారి వినియోగంలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాల గురించి పట్టణ సి ఐ వెంకటయ్య, సూర్యాపేట డి ఎస్ పి ప్రసన్న కుమార్, రవాణా శాఖ అధికారి జయప్రకాష్ రెడ్డి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలు తెలిపే కరపత్రాలు పోస్టర్లను అందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని కోరారు. రోడ్లపై ప్రయాణ సమయంలో అప్రమత్తంగా ఉండాలని, రోడ్లపై నిర్లక్ష్యం జీవితాన్ని నాశనం చేస్తుందన్నారు.

డ్రగ్స్ వినియోగం లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ఎవరైనా తప్పుడు మార్గాలు సూచించిన తప్పుడు పనులకు ప్రోత్సహించిన వాటిని ఉపాధ్యాయుల దృష్టికి తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. తల్లిదండ్రులతో పాటు వాహనాలపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించాలి, సీట్ బెల్ట్ పెట్టుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ రోడ్లపై తల్లిదండ్రులు ఆజాగ్రత్తగా ఉండడం వల్ల చాలా మంది పిల్లలు రోడ్డు ప్రమాదాలకు గురయ్యారని తెలిపారు. రోడ్డు నియమాల గురించి రోడ్లపై పాటించాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులు ఇంట్లో తల్లిదండ్రులకు తెలియజేయాలని హెల్మెట్ వాడడం సిట్ బెల్ట్ ధరించడం గురించి వివరించాలని అన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే టప్పుడు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని సీటు బెల్టు పెట్టుకోవాలని సూచించారు. అనంతరం రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించి కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, కార్యక్రమానికి హాజరైన మీడియా ప్రతినిధులకు హెల్మెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎసిపి ప్రసన్నకుమార్, ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఎమ్మార్వో కృష్ణయ్య, ఆర్టీవో జయప్రకాశ్ రెడ్డి, విద్యా సంస్థల యాజమాన్యం కరెస్పాండంట్ ప్రకాష్, ప్రిన్సిపాల్ మురళీదర్ పోలీస్, సిబ్బంది ఉన్నారు.

# 50 కేజీల బియ్యం అందజేత

**సంస్థాన్ నారాయణపురం,ఎప్రిల్ 15,మన సాక్షి:**



సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన మంచాల శేషయ్య గత పది రోజుల క్రితం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు బెల్లంకొండ నర్సింహ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ ఆ భగంవతున్ని మనస్పూర్తిగా కోరుకుంటూ భవిష్యత్తులో వారి కుటుంబానికి ఏ ఆపద వచ్చినా నేను ఉంటాను అని భరోసా కల్పించారు. అనంతరం వారి దశ దిన కర్మకు వారి వంతు 50 కేజీల బియ్యం శేషయ్య సతీమణి మంచాల లక్ష్మమ్మ కు అందచేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎదటి తిరుమలేష్,సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు గడ్డం పెంటయ్య, మంచాల కృష్ణ,మాజీ వార్డు సభ్యులు తండా యాదయ్య, మంచాల ఐలయ్య,కొండూరు నర్సింహ,లోడే పకీర,జెన్నాయికోడే మల్లేష్,కొత్తపల్లి వెంకటేష్, మంచాల చంద్రం,మధు,ఏర్పుల సాయి తదితరులు పాల్గొన్నారు.

# సీబీఎస్ఈ ఫలితాలలో ప్రతిభ చాటిన విద్యార్థులు

**వెల్దండ,ఏప్రిల్ 15,మన సాక్షి:**



మండలంలోని ఏకలవ్య, శాస్త్ర ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు సీబీఎస్ఈ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పదో తరగతి 2026 విద్యాసంవత్సరానికి గాను బుధవారం విడుదల చేసిన ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ఆయా కళాశాల ప్రిన్సిపాల్స్ సుమన్ కుమార్, రవితేజలు తెలిపారు. ఏకల విద్యాలయంలో 56 మంది విద్యార్థులకు గాను అందరూ ఉత్తీర్ణత సాధించారని, అందులో నారాయణపేట జిల్లా లింగంపల్లి తండాకు చెందిన అక్షిత 700 మార్కులకు గాను 663 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిందని ప్రిన్సిపల్ తెలిపారు. అదేవిధంగా శాస్త్ర ఇంటర్నేషనల్ స్కూల్లో గల ఏడు మంది విద్యార్థులకు గాను ఏడుగురు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత సాధించడం పట్ల వైస్ ప్రిన్సిపల్ భాస్కర్, మోహన్ ,చైర్మన్ గుబ్బ శంకరయ్య, డైరెక్టర్లు సురేష్ సాయి స్వరూప్ స్పర్జన్ బాబులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆయా పాఠశాలల విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

# 16న ఢిల్లీలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలి

## జనగణనలో కులగణన చేపట్టాలి

## మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు

**నల్లగొండ, ఏప్రిల్ 15, మన సాక్షి.**




ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న నియోజకవర్గం దక్షిణ భారత దేశానికి తీవ్రంగా నష్టం జరుగుతుందని మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత అధ్యక్షతన స్థానిక యాదవ్ సంఘం భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం డిలిమిటేషన్లో కనీసం ప్రతిపక్షాల సంప్రదింపులు లేకుండానే తన ఇష్టానుసారంగా చేపడుతుందన్నారు. ప్రస్తుతం మోడీ ప్రభుత్వం చేపడుతున్న ఈ పందా ద్వారా ఉత్తర భారత దేశంలో ఎక్కువ పార్లమెంటు సీట్లు పెరుగుతున్నాయని, దేశంలో తక్కువ సీట్లు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తర భారతదేశంలో పెరుగుతున్న సీట్ల వల్ల అధికారంలోకి రావడం సులభం అవుతుంది అనే ఉద్దేశంతో బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జన గణనలో కులగన తప్పనిసరిగా ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. కులగనన చేస్తేనే దేశంలో తమ జనాభా తెలుస్తుందని తద్వారా బడ్జెట్లో వాటా, రాజకీయ అధికారంలో తమ భాగస్వామ్యం పెరుగుతుందన్నారు ప్రభుత్వం తీసుకువచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లు బీసీలకు ప్రత్యేక కోట నిర్వహించాలని డిమాండ్ చేశారు. జనాభాలో 60 శాతానికి పైగా ఉన్న బీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ కావాలని డిమాండ్ చేస్తున్న ఓబీసీ సామాజిక వర్గానికి చెందిన మోడీ స్పందించకపోవడం ఆసియాస్పదమన్నారు. జనగణనతో పాటే కులగరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 16న ఢిల్లీలో జరిగే ధర్నాకు పెద్ద ఎత్తున హాజరు కావాలని అనగారిన వర్గాల నాయకులకు కార్యకర్తలకు విహెచ్ పిలుపునిచ్చారు. డిసిసి అధ్యక్షులు పూన్న కైలాస నేత అధ్యక్షతన జరిగిన ఈ విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ , ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ పరమేష్, గుర్రంపోడు కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్, పోకల అశోక్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు వేముల గోపీనాథ్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు కొంపెల్లి బిక్షపతి, గుడిపాటి లక్ష్మీనరసయ్య, ముంతాజ్ అలీ, అన్నెబోయిన సుధాకర్,నోముల జనార్ధన్, రవీందర్ రెడ్డి, ధనుంజయ, సైదులు,, మేకల సాగర్ రెడ్డి, జిల్లా వెంకటేశం, జస్వంత్, చిలుకరాజు సతీష్, జేరిపోతుల రమేష్ గౌడ్ వెంకట నరసయ్య, కర్నాటి యాదగిరి, గాజుల శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు ఏర్పుల శ్రవణ్ కుమార్, గుండు వెంకటేశ్వర్లు, కట్టెల శివ, జనార్ధన్ గౌడ్,కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇస్తాం..!

**పెన్ పహాడ్ ఏప్రిల్ 15,మన సాక్షి:**



పెన్ పహాడ్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు రెండవ విడతలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తూముల భుజంగరావు, పెన్ పహాడ్ సర్పంచ్ ఒగ్గు రవి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కేశగాని సైదులు ఇందిరమ్మ ఇల్లు స్లాబ్ కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి స్లాబ్ ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భుజంగరావు, సర్పంచ్ వగ్గు రవి,ఉప సర్పంచ్ జానయ్య, ఒగ్గు సైదులు, గ్రామ పాలక మండలి, వార్డ్ మెంబర్ నిమ్మల బోయిన సౌజన్య, మల్లేష్ మండల కాంగ్రెస్ నాయకులు చనగాని రాంబాబు గౌడ్, ఎస్ కే సైదులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# వడదెబ్బ..తీసుకోవలసిన జాగ్రత్తలు

**గరిడేపల్లి,ఏప్రిల్ 15,మన సాక్షి:**



గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వి నరేష్ వడదెబ్బ గురించి ప్రజలు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వడదెబ్బ లక్షణాలు,శరీర ఉష్ణోగ్రత ఎక్కువ అవ్వడం, తలనొప్పి, తల తిరగడం వాంతులు,అధిక చెమటలు లేదా చెమటలు లేకపోవడం ఈ లక్షణాలు ఉంటాయన్నారు. ఈ లక్షణాలు ఉన్నట్లయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని సూచించారు. నివారణ చర్యలుగా ఎక్కువగా నీరు తాగాలన్నారు. మరియు నిమ్మరసం, మజ్జిగ త్రాగాలన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుండి నాలుగు గంటల వరకు బయటకు వెళ్లకుండా ఉండటం మంచిది అన్నారు. ముఖ్యంగా ప్రస్తుతం ఎండలు తీవ్రతరంగా ఉన్న దృష్ట్యా బయటి పనులను ఉదయం 12గంటల లోపు ముగించుకోవాలన్నారు. అదేవిధంగా సాయంత్రం 4 గంటల తర్వాత మాత్రమే బయటకు వెళ్లాలన్నారు. బయటకు వెళ్ళినప్పుడు తప్పనిసరిగా గొడుగు టోపీ లేదా చేతి రూమాలను తలపై ఉంచుకోవాలన్నారు. పలుచని కాటన్ దుస్తులను ధరించాలన్నారు. గ్రామాలలో ఆశా కార్యకర్తల వద్ద ఓఆర్ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. కావున ప్రజలందరూ ఎండలు తగ్గేవరకు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# ఐకెపి కేంద్రాల్లో త్వరగా కొనుగోళ్లు ప్రారంభం చేయాలి

**తుంగతుర్తి,ఏప్రిల్ 15, మన సాక్షి:**



తుంగతుర్తి మండలం లో ప్రారంభం చేసిన ఐకెపి. కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభం చేయాలి. ఇంకా ప్రారంభం కాని కేంద్రాలు ప్రారంభం చేయాలి రానున్న రోజుల్లో అకాల వర్షాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ అంచనా ఉన్నది కాబట్టి రైతులు ఇబ్బంది పడకుండా వెంటనే మిల్లులు కేటాయించి. బస్తాలు పంపి. త్వరగా లారీలు మిల్లులవద్ద దిగుమతి అయ్యవిధంగా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని. తూకం వేసిన ధాన్యం బస్తాలను వెంటనే రవాణ అయ్యే విధంగా లారీలను పంపాలని అన్నారు. మిల్లుల వద్ద ఎలాంటి తరుగు కోతలు లేకుండా దిగుమతి చేసుకొని మూడురోజుల్లో రైతు బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమచేయాలని అన్నారు. ఐకెపి కేంద్రాల్లో రైతులకు మంచినీటి సౌకర్యం.టెంట్ సౌకర్యం కల్పించే విధంగా నిర్వాకులకు ఆదేశాలివ్వాలని అన్నారు.. రైతు కొనుగోలు కేంద్రాల్లో కానీ మిల్లులవద్ద కానీ దోపిడీకి గురికాకుండా ప్రభుత్వ అధికారులు ఎప్పటి కప్పుడు పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఈ సమావేశం లో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్ మండల నాయకులు తునికి సాయిలు. గోపగాని రమేష్. గోపగాని వెంకన్న. భాస్కర్ పాల్గొన్నారు



# లచ్చిమల్ల వెంకన్నకు ప్రభుత్వం నుండి దళిత రత్న అవార్డు

**పెన్ పహాడ్,ఏప్రిల్ 15,మన సాక్షి:**

మండల పరిధిలోని చీదెళ్ల గ్రామానికి చెందిన లచ్చి మల్ల వెంకన్నకు తెలంగాణ ప్రభుత్వ నుండి దళిత రత్న అవార్డు అందజేసినారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదినాన్ని పురస్కరించుకొని రవీంద్రభారతి లో మాజీ విద్యార్థి నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, సామాజిక ఉద్యమ కారులు, నిత్యం దళిత, పేద ప్రజల కోసం పరితపించి అనేక సేవ కార్యక్రమాలు విద్యార్థి నాయకుడి గా అనేక ఉద్యమాలలో పాల్గొని విద్యార్థుల సమస్యల సాధనలో ముందుండి పోరాడటం జరిగింది పోరాటంతో పాటు చదువులో చురుకుగా ఉండి ఎలాంటి ఆధారం లేకున్నా కష్టపడి 21 సంవత్సరాలకే ఉద్యోగం సంపాదించి ఉద్యోగ భాద్యతలు నిర్వహిస్తూనే అనేక సంక్షేమ కార్యక్రమాలలో ముందుండే వారు, తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని తెలంగాణ ఉద్యమం 2001 మొదలుకొని 2014 తెలంగాణ సాధన వరకు జేఏసీ కలసి అనేక ఉద్యమాలలో పాల్గొని 2011 లో లన్నీ టి యు టి ఎఫ్ ను ఏర్పాటులో కీలక భూమిక వహించి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గా, యాదాద్రి జిల్లా అధ్యక్షులు గా నేడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా పని చేస్తున్నారు అటు ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలపై పోరాడుతు అంబేద్కర్ భావజాలం తో దళిత ఉద్యమానికి, దళిత అభివృద్ధికి హైదరాబాద్ కేంద్రంగా ఉద్యమం చేస్తున్నారు. అనేక సామాజిక కార్యక్రమాలలో పాల్గొని దళిత, పేద, బడుగు వర్గాల కోసం తన శాయశక్తుల పాటుపడుతున్న లచ్చిమల్లకు మును ముందు దళిత, పేద, బడుగు, బలహీన వర్గాలను మమేకం చేయడం లో ఇంకా ముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తూ మిత్రులు, గ్రామ వాసులు, శ్రేయోభిలాషులు, సామాజిక కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు

# 16న నిర్వహించే మండల స్థాయి సమావేశములకు ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట,ఏప్రిల్ 15,మన సాక్షి:**



ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 16 న నిర్వహించే మండల స్థాయి సమావేశములకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. వెబ్ ఎక్స్ ద్వారా జిల్లా ఎస్పీకె. నరసింహ ఆర్డిఓ,తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎపిఓ, ఎపిఎమ్, ఎమ్ పి ఓ లతో మాట్లాడుతూ "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళీక" కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 16 న మండల స్థాయి కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని వాటిలో ప్రస్తుత మరియు రాబోయే ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలపై విస్తృత అవగాహన కల్పించండము పరిపాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించండము స్థానిక సమస్యలను,అభివృద్ధి ప్రాధాన్యతలను గుర్తించండము అనగా, పారిశుధ్యం, పరిశుభ్రత ఉ ఫైల్ క్లియరెన్స్,అరైవ్-అలైవ్ థీమాటిక్ వీక్ లో భాగంగా కార్యక్రమంలో సమావేశమైన ప్రజలకు హెల్మెట్లు,సీట్ బెల్టులు ధరించడం, ట్రాఫిక్ నియమాలు మరియు రహదారి భద్రతా జాగ్రత్తలపై అవగాహన కల్పించండము, రోడ్డు భద్రతపై పౌరులతో ప్రతిజ్ఞ చేయించటం, మండల పరిధిలో గల ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చు పౌరులకు నో హెల్మెట్- నో ఎంట్రీ బోర్డులు విధిగా కార్యాలయంలో ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి, హౌసింగ్ పిడి సిద్దార్థ, డీఈఓ అశోక్, ముఖ్య ప్రణాళిక అధికారి కిషన్, డీఏఓ శ్రీధర్ రెడ్డి, సంక్షేమ అధికారులు దయానంద రాణి , నరసింహ, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మీడియా కాన్ఫరెన్స్ కాల్ ప్రారంభం

**నల్లగొండ,ఏప్రిల్ 15,మన సాక్షి:**



నల్గొండ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నందు సూపరింటెండెంట్ డాక్టర్ నర్సింహా రావు నేత ఆదేశాల మేరకు గురువారం మీడియా కాన్ఫరెన్స్ హాల్ ను ప్రారంభించారు. ఇంచార్జ్ మీడియా స్పోక్ పర్సన్ గ డాక్టర్ శ్రీకాంత్ వర్మ డిప్యూటీ సూపరింటెండెంట్ ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. ఈ సందర్భంగా సూపరిండెంట్ నరసింహారావు మాట్లాడుతూ ఆసుపత్రికి సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఈ కాన్ఫరెన్స్ కాల్ ద్వారా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మీడియా మిత్రులు,హాస్పిటల్ స్టాఫ్ పాల్గొన్నారు.

# జోగిపేటలో రూ.60 లక్షలతో డిజిటల్ లైబ్రరీ భవనం

- 18న ప్రారంభించనున్న మంత్రి దామోదర

**అందోలు, ఏప్రిల్ 15,మన సాక్షి:**



జోగిపేట పట్టణంలో టీఎంఎఫ్‌డీ స్కీం కింద మంజూరైన రూ.60 లక్షలతో డిజిటల్ లైబ్రరీ భవనం పనులు పూర్తి అయ్యాయని భవనాన్ని ఈనెల 18వ తేదీన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సి.దామోదర్ రాజనర్సింహ ప్రారంభించనున్నారని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య తెలిపారు.బుధవారం ఆయన జోగిపేట లైబ్రరీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు.నూతనంగా నిర్మించిన భవనాన్ని పరిశీలించారు.జిల్లాలోని పటాన్‌చెరువు, నారాయణఖేడ్, సంగారెడ్డి, జోగిపేటలలో డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటు అవుతున్నట్లు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్‌సీ)ద్వారా లైబ్రరీ పోస్టుల నియామకానికి కమిషన్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందని జిల్లాలో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను ప్రభుత్వానికి అందజేసినట్లు తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ హయాంలో లైబ్రరీ పోస్టులు భర్తీ చేసారని అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి నియామకాలు జరగలేదన్నారు. జిల్లాలో 40 లైబ్రరీలు ఉండగా వీటిలో 19 ఖాళీలున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్‌తో పాటు జిల్లా అధికారులు హజరు కానున్నారన్నారు. డిజిటల్ లైబ్రరీలో సుమారుగా రూ.10 లక్షలతో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రూ.5 లక్షలతో 5 కంప్యూటర్‌లు, రూ.85వేలతో పుస్తకాలు, రూ.50వేలతో రెండు ప్రింటర్స్, రూ.40 వేలతో 6 సీసీ కెమెరాలు

రూ.2.75 లక్షలతో ఫర్నీచర్‌ను సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ అవకాశాల్లో పోటీ పెరగడంతో దానికి అనుగుణంతా నిరుద్యోగ యువకులు, విద్యార్థులు సిద్దమయ్యే విధంగా డిజిటలైజేషన్‌ను చేస్తున్నట్లు తెలిపారు. . ఈనెల 18వ తేదిన మంత్రి పర్యటన ఏర్పాట్లపై స్థానిక అధికారులకు ఆదేశించారు. జోగిపేట గ్రంధాలయ అధికారి రాజ్‌కుమార్, డిప్యూటీ జిల్లా గ్రంధాలయ శాఖ అధికారి వంశీకృష్ణలు ఆయన వెంట ఉన్నారు.

## ఆర్టిజన్ కార్మికులను పర్మినెంట్ చేయాలి



**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 15, మన సాక్షి :**

నారాయణ పేట్ జిల్లా కేంద్రంలో విద్యుత్ శాఖ కార్యాలయం ముందు జరిగే విద్యుత్ ఎంప్లాయిస్ "నిరవధిక సమ్మె" శిబిరాన్ని టి యు డి ఐ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె. కాశీనాథ్, విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు అంబదాస్ లు సందర్శించి బుధవారం సమ్మె కు కార్మిక సంఘం తరపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా "కారంటోల (ఆర్టిజన్ కార్మికుల) సమ్మె" జరుగుతుంది. దీనికి ప్రజలు, విద్యుత్ వినియోగ దారులు, మేధావులు, విద్యుత్ శాఖలో పనిచేస్తున్న పర్మినెంట్ ఉద్యోగులు సంపూర్ణ మద్దతు తెలియజేయాలనీ కోరారు. తోటి కార్మికులు గత 20-25 సంవత్సరాల నుండి కార్మికులు చాలి చాలని తక్కువ జీతాలతో విద్యుత్ శాఖలో పనిచేస్తున్నారనారు. వెంటనే ప్రభుత్వం విద్యుత్ శాఖలో పనిచేసే ఎంప్లాయిస్ ను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షం లో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకుడు నీలి దామోదర్,సి పి ఎం నాయకులు వెంకట్ రామిరెడ్డి, బలరాం, వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా బలపేతం కావాలి

- అడిషనల్ కలెక్టర్ ఫణిందర్ రెడ్డి

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 15, మన సాక్షి :**



మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫణిందర్ రెడ్డి అన్నారు.నారాయణపేట జిల్లాలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన పాఠశాల యూనిఫామ్ కుట్టు మిషన్ శిక్షణ పొందిన మహిళలకు బుధవారం పురపాలక సంఘ కార్యాలయం ఆవరణలో ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమానికి హాజరైన అడిషనల్ కలెక్టర్ ఫణిందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో గల మహిళా గ్రూప్ సభ్యులకు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు యూనిఫార్మ్ కుట్టించుటకు కావాల్సిన నైపుణ్యతను కల్పించుటకు జిల్లాలోని నారాయణపేట, మక్తల్, కోస్గి, మద్దూర్ మున్సిపాలిటీలకు సంబంధించిన మహిళా గ్రూపు సభ్యులకు యూనిఫామ్ కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్ లో నిర్వహించడం జరిగింది. నాలుగు మున్సిపాలిటీ లకు సంబంధించిన 130 మంది మహిళా గ్రూప్ సభ్యులు యూనిఫార్మ్ కుట్టుటకు కావాల్సిన శిక్షణ పూర్తి చేసుకోవడం జరిగింది. మున్సిపల్ చైర్పర్సన్ శ్వేత సత్య యాదవ్ మాట్లాడుతూ మహిళలు పొందిన శిక్షణను ఉపయోగించుకొని ముందుకు సాగాలని, అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న సంక్షేమ పథకాలను ఉపయోగించుకొని అన్ని రంగాలలో ముందుకు రావాలని ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగాలని, బ్యాంకు లింకేజీ ద్వారా వస్తున్న రుణాలను ఉపయోగించుకొని చిరు వ్యాపారాలు చేసి ముందుకెళ్లాలని కోరారు. అదేవిధంగా వైస్ చైర్ పర్సన్ ఎన్ మంజుల మహిళలు కేవలం కుట్టు మిషన్ల కాకుండా బ్యూటీ పార్లర్ నేర్చుకుని ఆ రంగంలో కూడా ఆర్థికంగా బలోపేతం కావచ్చు అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కౌన్సిలర్ బండి రాజేశ్వరి, మెప్మా ద్వారా శిక్షణ అందించిన ఏజెన్సీ ఆర్గనైజర్ సునీత, పట్టణ మహిళా అధ్యక్షురాలు సాయికుమారి, మున్సిపల్ మేనేజర్ అజీమ్, రాజు, జ్యోతి ఆర్ పి లు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో కోట రెజోనెన్స్ విద్యార్థుల హవా..!




**కరీంనగర్ ఏప్రిల్ 15,మన సాక్షి:**

బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ప్రకటించిన 2026 ప్రథమ,ద్వితీయ ఫలితాల్లో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కోట ఇన్స్టిట్యూట్ వారి రెజోనెన్స్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించడం గర్వకారణమని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. బుధవారం రేకుర్తి లోని కెపిఎస్ హైస్కూల్లో ఏర్పాటుచేసిన అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనతి కాలంలోనే కార్పొరేట్ కళాశాలలను తలదన్నేలా గ్రామీణ ప్రాంతం నుండి మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలనె ఉద్దేశంతో ఉత్తమ పౌరులుగా తయారు చేయాలనే సంకల్పంతో కోట విద్యాసంస్థలను స్థాపించిన చైర్మన్ డాక్టర్ డి. అంజిరెడ్డిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి. అంజిరెడ్డి మాట్లాడుతూ పరిసర ప్రాంతం విద్యార్థులు ఎక్కడికో వెళ్లకుండా స్మార్ట్ క్లాస్ విద్యా విధానం ద్వారా స్థానికంగా మంచి విద్యను అందించాలనే ఉద్దేశంతో కోట విద్యాసంస్థలను స్థాపించి తొలి ప్రయత్నం లోనే రాష్ట్రస్థాయి మార్కులు సాధించడం గర్వకారణంగా ఉందన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధ్యాపక బృందం ఇచ్చిన ప్రోత్సాహంతో భవిష్యత్తులో మరిన్ని సంచలనాలు నమోదు చేస్తామని ఆశభావం వ్యక్తం చేశారు. ఎంపీసీ విభాగంలో ప్రథమ సంవత్సరం రాష్ట్రస్థాయిలో మార్కులు సాధించిన గాలి సౌమ్యశ్రీ 469, ద్వితీయ సంవత్సరం కే. సహన శ్రీ 995 , ద్వితీయ సంవత్సరం బైపీసీలో జి. రోషిని 993, బైపిసి ప్రథమ సంవత్సరంలో పి. శరణ్య438 లను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ట్రస్మా అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు లు పూల గుచ్చం అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ఎన్.అలియా నురాన్ ప్రతిభ

**రామసముద్రం ఏప్రిల్ 15, మన సాక్షి:**



రామసముద్రం మండల కేంద్రంలోని దిగువపేటకు చెందిన ఎన్ అలియా పుంగనూరు ఎం సి వి కాలేజీలో ద్వితీయ సంవత్సరం ఇంటర్ పరీక్ష ఫలితాల్లో 1000/942 మార్కులు సాదించారు బుధవారం ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాల్లో విద్యార్థి మంచి ఫలితాలు సాధించ్చిందని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థిని తండ్రి గ్రామాలకి వెళ్లి కొయ్యపని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ప్రతికూల పరిస్థితిల్లోను కృషి చేసి ఉత్తమఫలితాలు సాధించిన గ్రామస్థులు, మండల ప్రజలు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## రైతు వ్యతిరేక విధానాలు విడనాడాలి



**తుంగతుర్తి,ఏప్రిల్ 15, మన సాక్షి:**

తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని నాగారం మండల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలను విడనాడాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు విమర్శించారు. బుధవారం నాగారం మండలం మామిడిపల్లి గ్రామంలో జరిగిన తెలంగాణ రైతు సంఘం మండల మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాల మూలంగా రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఐకెపి కేంద్రాలకు వరి ధాన్యం వచ్చి 15 రోజులు అవుతున్న నేటికీ ధాన్యానికి కాంటాలు వేయకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఐకెపి కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి లిఫ్ట్ చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఐకెపి కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కాంటాలు వేయాలన్నారు.

**తెలంగాణ రైతు సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక:**

తెలంగాణ రైతు సంఘం నాగారం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షులుగా ముల్కపురి పుల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా తంగేళ్ల వెంకన్న ను ఎన్నుకున్నారు. ఈ మహాసభలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు దేవరకొండ యాదగిరి, సిఐటియు మండల కన్వీనర్ గుడిపూడి వెంకటేశ్వర్లు,రైతు సంఘం నాయకులు మల్లయ్య, రాములు, శ్రీనివాస్, వెంకన్న, మల్లమ్మ, భద్రమ్మ, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.?

## రోడ్డు భద్రత పై విద్యార్థులకు అవగాహన




**ఆమనగల్లు,ఏప్రిల్ 15,మన సాక్షి:**

ఆమనగల్లు జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల ఆవరణలో బుధవారం అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై విద్యార్థులకు ఆమనగల్లు ఎస్ఎచ్ఓ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా మహేశ్వరం డీసీపీ పర్యవేక్షణలో ఏసీపీ మహేశ్వరం ఆమనగల్లు ఎస్హెచ్ఓ షాద్నగర్ ట్రాఫిక్ సిబ్బంది విద్యార్థులకు హెల్మెట్ సీట్ బెల్ట్ ప్రాముఖ్యతను వివరించారు. మైనర్లు వాహనాలు నడపడం ట్రిపుల్ రైడింగ్ వల్ల కలిగే ప్రమాదాలను హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ నేత మృతి

**సూర్యాపేట రూరల్ ,ఏప్రిల్ 25, మన సాక్షి:**



ఖమ్మం పట్టణానికి చెందిన మహమ్మద్ జావిద్ వయసు 49 సంవత్సరాలు వృత్తి వ్యాపారం, అతను తన కారు నెంబర్ టీజీ 09, ఏ ఎం, 1245 గల కారును నడుపుకుంటూ ఖమ్మం నుండి హైదరాబాద్ కి తానే స్వయంగా నడుపుకొని వెళుచుండగా మార్గ మధ్యలో సూర్యాపేట మండల పరిధిలోని పిల్లలమర్రి గ్రామ శివారులో ఎన్ హెచ్ 365 బిబి రోడ్డు పైన బర్రెలు అడ్డం రాగా వాటిని తప్పించే క్రమంలో కారు అదుపుతప్పి ఎడమ సైడ్ ఉన్న డివైడర్ కు తగిలి కారు ఫల్టీలు కొట్టి జావిద్ తలకు బలమైన గాయాలయి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తమ్ముడు మహమ్మద్ వాజిద్ దరఖాస్తుపై సూర్యాపేట రూరల్ ఎస్సై ఎన్ బాలు నాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

## బార్ అసోసియేషన్ సభ్యులకు సన్మానం

**ఆమనగల్లు ఏప్రిల్ 15,మన సాక్షి:**



ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అండేకర్ యాదిలాల్ ని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి నేనావత్ బిక్యా నాయక్ తదితరులతో కలిసి అయిల్లా శ్రీనివాస్ గౌడ్ ఇటీవల బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన అండేకార్ యాదిలాల్ తో పాటు ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ గౌడ్ గ్రంథాలయ కార్యదర్శి కానం గణేష్ గౌడ్ లను పూల మాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు మాలె మల్లేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్,లు పాల్గొన్నారు.

## 12 బెటాలియన్ ముందు చలివేంద్రం ప్రారంభం

**నల్లగొండ,ఏప్రిల్ 15, మన సాక్షి:**



జగిని టెక్స్ టైల్స్, జగిని దంత వైద్యశాల సంయుక్త ఆధ్వర్యంలో అన్నపర్తి 12 బెటాలియన్ ముందు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని బెటాలియన్ కమాండెంట్ వీరయ్య బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం సందర్భంగా పాదాచారుల దప్పిక తీర్చటానికి జగిని టెక్స్ టైల్స్ జగిని దంత వైద్య శాల వారిచే చలివేంద్రం ఏర్పాటు చేడం అభినందనీయమన్నారు.టెక్స్టైల్స్ అధినేత జగిని వెంకన్న మాట్లాడుతూ గత పదకొండు సంవత్సరాలనుండి ఇక్కడ చలివేంద్రం పెట్ట నైనది ప్రతీ ఒకరు వినియోగించుకోవాలని,ప్రతి సంవత్సరము లాగే ఈ సమ్మర్ కూడా చలివేంద్రం లు ఏర్పాటు చేయటం మాకు చాలా సంతృప్తి, ఆనందదాయకం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జగిని ఆదిత్య,జగిని వెంకన్న, కమండెంట్ వీరయ్య, అడిషనల్ నాగేశ్వర్రావు లు, డీఎస్పీలు సిఐలు ఎస్ఐలు లుపోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాల పై ఉన్న కేబుల్స్ తొలగించండి..!

**గోదావరిఖని, ఏప్రిల్ 15 మన సాక్షి:**

విద్యుత్ స్తంభాల పై ప్రమాదకరంగా వేలాడుతున్న నెట్ , డిష్ కేబుళ్లను తొలగించాలని రామగుండం నగర పాలక సంస్థ సదరు నిర్వాహకులకు నోటీసులు జారీ చేసింది. ముఖ్యంగా బి పవర్ హౌజ్ హనుమాన్ జంక్షన్ నుండి గోదావరి వంతెన వరకు హెచ్ కె ఆర్ రాజీవ్ రహదారి రోడ్డులో స్తంభాల ఆధారంగా లాగిన ఇంటర్ నెట్ ,డిష్ కేబుల్ తీగలను వెంటనే తొలగించి ప్రత్యామ్నాయం చూసుకోవాలని రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణశ్రీ సదరు నిర్వాహకులను కోరారు. ఈ తీగలను తొలగించడానికి రామగుండం నగర పాలక సంస్థ సన్నాహాలు చేస్తుందని తెలిపారు.

## చిన్నపిల్లల అభివృద్ధికి సరైన పోషకాహారం కీలకం

*- జిల్లా సంక్షేమ అధికారి కె.వి కృష్ణవేణి*

**నల్లగొండ,ఏప్రిల్ 15,మన సాక్షి:**



చిన్నపిల్లల అభివృద్ధికి సరైన పోషకాహారం కీలకమని జిల్లా సంక్షేమ అధికారి కె.వి.కృష్ణవేణి తెలిపారు. '8వ పోషణ పక్వాడ' కార్యక్రమాన్ని చర్లపల్లి సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ఈ నెల 9 నుంచి 23 వరకు జరిగే ఈ కార్యక్రమంలో తల్లి-శిశు పోషణ, ఆరోగ్య అవగాహనపై కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారూ.మాట, కదలికలు, స్పందన ప్రతి పిల్లలో వయస్సు ప్రకారం గమనిస్తూ వాటిని అభివృద్ధి చేయాలన్నారు. ఆరు నెలలలో చిన్నారులు చిరునవ్వు, తిరగడం, సంవత్సరంలోపు పిల్లలు నడవడానికి ప్రయత్నం చేయడం, రెండు సంవత్సరాలలో వాళ్ళు చిన్న చిన్న మాటలు మాట్లాడటం ఎప్పటికప్పుడు వెంటనే గుర్తించాలన్నారు. ఈ లక్షణాలు లేకపోతే వెంటనే తల్లిదండ్రులకు తెలియజేసి ఆ దిశగా ప్రయత్నాలు చేయాలన్నారు. తల్లిదండ్రులకు పిల్లలతో ఎక్కువగా మాట్లాడడం, ఆటలు ఆడించడాం, ప్రేమగా చూసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. టీవీ / మొబైల్ ఎక్కువగా చూపించకుండా ఆటలు వాడేలా అక్షరాలు గుర్తుపట్టేలా వారికి నేర్పించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ సిడిపిఓ తూముల నిర్మల సూపర్వైజర్ పార్వతి అంగన్వాడీ టీచర్లు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## కష్టపడి పండించిన పంటకు రోజుకో మాట చెపుతున్న దళారీలు

**గరిడేపల్లి,ఏప్రిల్ 15,మన సాక్షి:**



గరిడేపల్లి మండలం తాళ్ల మల్కాపురం గ్రామంలో రైతు సంఘం మండల మహాసభలో ముఖ్య అతిథిగా హాజరై,ఆరుగాలం శనించి పండించిన వరి పంటను కొనుగోలు చేయటంలో రోజుకో మాట మాట్లాడుతున్నారని, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు అన్నారు. రోజుకో విధానం పాటించడం మూలాన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు రైస్ మిల్లు కొనుగోలు కేంద్రాలను అధికారులు సందర్శించి రోజువారి డేటా సేకరించాలని 15 రోజులకే సుమారు క్వింటాల్కి 300 రూపాయలు ధర తగ్గిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని శేఖర్ రావు అన్నారు.సాగర్ ఎడమకాల్వల పరిధిలో ఆయకట్టు కింద వరి ముమ్మరంగా సాగుతుందని ధాన్యం అధికంగా రావడంతో ధరలు తగ్గిస్తున్నారని దీనికి తోడుగా పచ్చ గింజలు కొనుగోలు చేయవలె మరి చెప్పటం రైతులకు నిరాశ చెందుతున్నారని అన్నారు ఇంటర్నెట్ సంబంధిత అధికారులు రాష్ట్ర ప్రభుత్వం రెండో పంట రైతుబంధు వెంటనే విడుదల చేయాలని రెండు లక్షల రుణమాఫీ చేసి రైతుకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని శేఖర్ రావు డిమాండ్ చేశారు కేనాల సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిఐటియు నాయకులు ఎస్కే యాకోబ్ గీత కార్మిక సంఘం నాయకులకు తుమ్మల సైదయ్య వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు దోసపాటి బిక్షం మాజీ సర్పంచ్ యామి గాని వెంకటేశ్వర్లు సీనియర్ నాయకుడుమల్కాపురం శాఖ కార్యదర్శి వట్టికూటి అంజయ్య, మచ్చ గురవయ్య ఫూలే వెంకన్న, దొంతగాని లక్ష్మయ్య, జుట్టు కుండ వీరస్వామి,అంబటి బిక్షం మాజీ ఎంపీటీసీ యానాల సుశీల, బి శ్రీనివాసరావు వాయిదాలశ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్లేటు ,వాటర్ బాటిల్ ,విద్యాసామాగ్రి వితరణ

**రామసముద్రం ఏప్రిల్ 15 మనసాక్షి:**




మండలం అన్నమయ్య జిల్లా గొల్లపల్లి మోడల్ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు స్టీల్ ప్లేట్, వాటర్ బాటిల్ , విద్యాసామాగ్రి ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు మాట్లాడుతూ గొల్లపల్లి పాఠశాలలో ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నట్లు చెప్పారు.విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచడంతోపాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలోని బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే చేర్చాలని ఈ సందర్భంగా గ్రామస్తులను కోరారు.ఈ సందర్భంగా గొల్లపల్లి పాఠశాల ఉపాధ్యాయిని రెడ్డినిలాంబ మరియు ప్రధానోపాధ్యాయురాలు షాహిర పిల్లలకు ఉచితంగా స్టీల్ ప్లేట్,వాటర్ బాటిల్, విద్యాసామాగ్రిని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎం ఈ వో 2 ఆంజనేయులు ఎస్టియు మండల అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ఉపాధ్యాయులు నారాయణస్వామి, హరీష్ పాఠశాల కమిటీ చైర్మన్ నాగభూషణం సభ్యులు అమరప్ప, నారాయణ రెడ్డి , ముక్తార్ అహ్మద్ ఎల్లప్ప ,రామన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా న్యూ సిద్ధార్థ డిగ్రీ కాలేజీలో వార్షికోత్సవం

**కుత్బుల్లాపూర్,ఏప్రిల్ 15,మన సాక్షి:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో చింతల్లోని న్యూ సిద్ధార్థ డిగ్రీ కాలేజ్లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భాస్కర్ రావు శ్రీనివాస్ రెడ్డి మధుసూదన్ రావు అరవింద్ హర్ష వర్ధన్ రెడ్డి శ్రీనివాస్ రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి కాలేజ్ ప్రిన్సిపాల్ వసుమతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు, పాటలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రేక్షకులను అలరించారు. ముఖ్య అతిథులు విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.కాలేజ్ డైరెక్టర్లు అధ్యాపకులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో విజేతలకు బహుమతులు అందజేసి,విద్యార్థులను ప్రోత్సహించారు కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

## ప్రెస్ క్లబ్ భవన నిర్మాణమే ప్రధాన అజెండాగా పని చేస్తాం..!

*- సూర్యాపేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం సంపూర్ణం*

**సూర్యాపేట,ఏప్రిల్ 15,మన సాక్షి:**



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులకు సరైన ప్రెస్ క్లబ్ భవనం లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రెస్ క్లబ్ భవన నిర్మాణమే ప్రధాన అజెండాగా సూర్యాపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ పని చేస్తుందని సూర్యాపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వజ్జ వీరయ్యయాదవ్ అన్నారు. బుధవారం స్థానిక పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఆయా జర్నలిస్టు సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో సూర్యాపేట ప్రెస్ క్లబ్ పూర్తి స్థాయి నూతన కమిటీని ఎన్నిక చేసి మాట్లాడారు. యూనియన్లకు అతీతంగా ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కోసం నూతన కమిటీ వేసుకునేందుకు ముందుకు వచ్చిన జర్నలిస్టులందరికి అభినందనలు తెలిపారు. సూర్యాపేట ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయింపు జరిగినప్పటికి భవన నిర్మాణం చేసుకోలేకపోవడం బాధకరమన్నారు. తద్వారా జర్నలిస్టులకు సరైన గుర్తింపు లేక ఇబ్బందులు పడుతున్నామని ప్రస్తుతం ఏర్పడిన ప్రెస్ క్లబ్ నూతన కమిటీ అందరిని కలుపుకొని ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి పాటుపడుతుందన్నారు. ప్రతి జర్నలిస్టు నూతన కార్యవర్గానికి సహకరించి జర్నలిస్టులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారంతో పాటు నూతన ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

**ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక:**
గౌరవాధ్యక్షులుగా చలసాని శ్రీనివాసరావు, నాయిని శ్రీనివాస రావు, అధ్యక్షులుగా వజ్జె వీరయ్య, ప్రధాన కార్యదర్శిగా ఐతగాని రాంబాబు, కోశాధికారిగా తల్లాడ చందన్, గౌరవ సలహాదారులుగా మిక్కిలినేని శ్రీనివాసరావు, షేక్ జహంగీర్, గుండా శ్రీనివాస్ గుప్తా, తోట నర్సయ్య, వర్ధిల్లి అరుణ క్రిష్ణ, బంటు క్రిష్ణ, చల్లా చంద్రశేకర్, రాపర్తి మహేష్,ప్రచార కార్యదర్శిగా ఉటూకూరి రవిందర్, ఉపాధ్యక్షులుగా సుంకరబోయిన వెంకటయ్య, పెద్దింటి శ్యాంసుంద రెడ్డి, చౌగాని నరేందర్, మదూరి బ్రహ్మాచారి, దేవరగట్ల సతీష్, పులుసు నాగరాజు, గుడిపూడి రామక్రిష్ణ, ఉయ్యాల నర్సయ్య, ఖలీల్, మామిడి శ్రావణ్, బొడ్డు నాగరాజు, వేల్పుల ప్రవీణ్, సహాయ కార్యదర్శులుగా కందుకూరి యాదగిరి, అమరగాని నాగేందర్, మాదగాని వేణు, కందుల నాగరాజు, ఎరుకల సైదులు, బుక్క ఉపేందర్, పెనుగొండ మల్లికార్జున్, మామిడి శంకర్, పడిసిరి వెంకట్, దుర్గం బాలు, సంయుక్త కార్యదర్శులుగా బచ్చు పురుషోత్తం, షేక్ రషీద్, మాదవ్, కొండ్లి క్రిష్ణయ్య, పుట్ట రాంబాబు, బచ్చలకూరి వెంకన్న, కార్యవర్గ సభ్యులుగా లింగాల సాయి, కంచర్ల సురేందర్, జంపాల ఉపేందర్, దుస్స చంద్రశేఖర్, గిరిష్ కుమార్లను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు బొజ్జ ఎడ్వర్డ్, గునగంటి సురేష్, బుక్క రాంబాబు, ఉట్కూరి రవిందర్, జర్నలిస్టు సంఘాల నాయకులు మిక్కిలినేని శ్రీనివాసరావు, నాయిని

శ్రీనివాసరావు, కందుకూరి యాదగిరి తోపాటు పెద్ద ఎత్తున జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఎన్ జి కళాశాల పి.జి మొదటి సెమిస్టర్ ఫలితాల విడుదల

**నల్లగొండ, ఏప్రిల్ 15, మన సాక్షి:**




నాగార్జున ప్రభుత్వ కళాశాల పోస్ట్ గ్రాడ్యుయేషన్ (పీజీ) మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలను కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్,పరీక్షల నియంత్రణ అధికారి డా. డి. మునిస్వామి బుధవారం విడుదల చేశారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి వివిధ విభాగాలలో ఎం. ఏ తెలుగు, అర్థశాస్త్రం, ఎమ్మెస్సి రసాయనశాస్త్రం, కంప్యూటర్ సైన్స్, జంతుశాస్త్రం, ఎం.కామ్ లకు సంబంధించిన ఈ పరీక్షల ఫలితాలను కళాశాల అధికారిక వెబ్సైట్లో అందుబాటులో ఉంచామని తెలిపారు. పీజీ మొదటి సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులు తమ హాల్ టికెట్ నంబర్ ఆధారంగా ఫలితాలను చూసుకోవచ్చన్నారు.

ఈ ఏడాది ఫలితాల్లో విద్యార్థులు గణనీయమైన ప్రతిభ కనబరిచారని,గత ఏడాదితో పోలిస్తే ఉత్తీర్ణత శాతం మెరుగుపడిందని కళాశాల ప్రిన్సిపాల్ హర్షం వ్యక్తం చేశారు. ఎం. ఏ. తెలుగు 84 శాతం ఎం. అర్థశాస్త్రం 100 శాతం ఎమ్మెస్సీ రసాయన శాస్త్రం 18 శాతం ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్ 68 శాతం జంతుశాస్త్రం 84 శాతం ఎం. కామ్ 86 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.తమ ఫలితాలపై అసంతృప్తి ఉన్న విద్యార్థులు నిర్ణీత గడువులోగా (పది రోజులలోపు) సంబంధిత రుసుము చెల్లించి రీ-వాల్యుయేషన్ లేదా రీ-కౌంటింగ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు పూర్తి ఫలితాల కోసం కళాశాల వెబ్సైట్ https://ngcollegenalgonda.ac.in/dr-pages/pgresult/Result ను సందర్శించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డా. పి. రవి కుమార్. ప్రొఫెసర్ అంతటి శ్రీనివాసులు,అకాడమిక్ కోఆర్డినేటర్ బత్తిని నాగరాజు, పి జి ఇంచార్జీలు డా. వెల్దండి శ్రీధర్, డా. జ్యోత్స్న. డా. జె. నాగరాజు, వెంకట్ రమణ, వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక చైతన్యానికి అస్తిత్వ వాదాలే దిక్సూచి..!


**నల్లగొండ, ఏప్రిల్ 15, మన సాక్షి:**



సామాజిక ఉద్యమాలలో,సాహిత్య రంగంలో అస్తిత్వ వాదాల ప్రాముఖ్యత ఎప్పటికీ తగ్గదని, అవి సజీవ స్రవంతుల్లా నిరంతరం కొనసాగుతాయని ప్రముఖ కవి, విమర్శకులు డా. పగడాల నాగేందర్ అభిప్రాయపడ్డారు. బుధవారం నాగార్జున ప్రభుత్వ కళాశాల, తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఎం. ఏ తెలుగు విద్యార్థులకు "అస్తిత్వ ఉద్యమాలు ఆరంభ వికాసాలు" అనే అంశంపై నాగేందర్ విస్తృతోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీవాద, దళిత, బహుజన, ముస్లిం మైనార్టీ మరియు ప్రాంతీయ అస్తిత్వ వాదాలు కేవలం తాత్కాలిక ఉద్యమాలు కావని, అవి సమాజంలో పాతుకుపోయిన అసమానతలపై చేసే నిరంతర పోరాటాలని ఆయన పేర్కొన్నారు. అణచివేతకు గురైన వర్గాలు తమ హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం గొంతు ఎత్తినప్పుడల్లా ఈ వాదాలు కొత్త పుంతలు తొక్కుతాయని, ప్రజాస్వామ్య బద్ధమైన సమాజంలో ఇవి ఎప్పటికీ సజీవంగానే ఉంటాయని వివరించారు. సాహిత్యం కేవలం అలంకారప్రాయంగా ఉండకూడదని, ఈ అస్తిత్వ వాదాలకు ప్రతిబింబంగా ఉంటూ సామాజిక మార్పుకు బాటలు వేయాలని డా. నాగేందర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్, తెలుగు విభాగం అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్, డా. వాస భూపాల్, డా. టంగుటూరి సైదులు, అంజయ్య, లింగస్వామి, శ్రవణ్ కుమార్, వనజ ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చేపలు పడుతుండగా కరెంట్ షాక్ తగిలి వ్యక్తి మృతి..!

**మిర్యాలగూడ, ఏప్రిల్ 15,మన సాక్షి :**



చేపలు పడుతుండగా కరెంటు షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన సంఘటన మిర్యాలగూడ మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామంలో బుధవారం జరిగింది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన బుట్టి నాగయ్య (40) వజీరాబాద్ మేజర్ కాలువలో చేపలు పట్టడం కోసం వెళ్ళాడు. కాల్వ పక్కనే ఉన్న సుగుణమ్మ ఇంటిలోని కరెంటు బోర్డులో వైరు పెట్టి చేపలు పట్టడం కోసం కాలువలోకి దిగాడు. కాగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే చనిపోయాడు.అతని భార్య బుట్టి కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మియాపూర్ ఎఫ్సీఐ కాలనీలో సమస్యల పై పాదయాత్ర

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 15,మన సాక్షి:**



మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎఫ్ సిఐకాలనీలో ఉన్న పలు సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై బుధవారం తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు.కార్యక్రమంలో సీఎంసీ శ్రీదేవి, జలమండలి డిజిఎం నారాయణ, సందీప్ డి.ఈ ధీరజ్ , ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి వంటి మౌలిక వసతుల కల్పన ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.అదేవిధంగా, కాలనీలోని పటేల్ చెరువు ఇన్లెట్, ఔట్లెట్లను అధికారులతో కలిసి పరిశీలించినట్లు తెలిపారు. గత కొంతకాలంగా కొనసాగుతున్న డ్రైనేజీ పొంగిపొర్లే సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో డివిజన్ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులను విడతల వారీగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సీఎంసీ సంతోష్, ఇరిగేషన్ ఏఈ గులాం, వర్క్ ఇన్స్పెక్టర్లు జగదీష్, లింగయ్య, అన్వర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి తులసి 915 మార్కులతో ప్రథమ స్థానం

**రామసముద్రం,ఏప్రిల్ 15,మన సాక్షి:**



రామసముద్రం మండలం ఊలపాడు గ్రామపంచాయతీ దిన్నిపల్లె సమీపంలో ఉన్నా కస్తూరిభాగాంధీ బాలికల పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం సి ఈ సి బుధవారం ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాల్లో విద్యార్థిని ఏ. తులసి 915/1000 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిందని ప్రిన్సిపల్ మస్తాన్ భీ తెలిపారు. ఈ నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థిని తులసి తండ్రి గ్రామాలకి వెళ్లి మిక్షీలు రిపేర్లు చేస్తూ జీవనం సాగిస్తున్నారు.ప్రతికూల పరిస్థితిల్లోను కృషి చేసి అగ్రస్థానంలో నిలిచినతులసిని గ్రామస్థులు, మండల ప్రజలు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## బీఎస్పీ బహిరంగ సభ విజయవంతం

**నాచారం, ఏప్రిల్ 15, మన సాక్షి:**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సభ తో పాటు బీఎస్పీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం అయిందని బిఎస్పీ నేతలు జాతీయ రాష్ట్ర సమర్వయకర్త అత్తార్ సింగ్, ఉప్పల్ మున్సిపల్ మల్కాజ్గిరి పార్లమెంట్ జోన్ ఇంచార్జ్ రవీంద్ర నాయక్, మల్కాజ్గిరి పార్లమెంటు ఇంచార్జ్ అనిత రెడ్డి, గౌడ సుదర్శన్ లు వర్షం వ్యక్తం చేశారు. అంబేద్కర్ జయంతి రోజున గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభ కు భారీ ఎత్తున బిఎస్పి కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయడంపై కృతజ్ఞతలు తెలిపారు. సభ విజయవంతంలో నాయకుల, కార్యకర్తల కృషి సమిష్టిగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ ఉప్పల్ ఇంచార్జ్ అప్పారావు, ఉప్పల్ అధ్యక్షుడు మింద్రాల నర్సింగరావు, అనిత లు పాల్గొన్నారు.

మనసాక్షి

# సోషల్ మీడియా ట్రెండ్స్ వెంట పడకండి..!

**శేరిలింగపల్లి,ఏప్రిల్ 15,మన సాక్షి:**



సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా, మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని క్లహ్ యూనివర్సిటీ, విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రోడ్డు భద్రత,సామాజిక బాధ్యతపై దిశానిర్దేశం చేశారు. ప్రస్తుత సోషల్ మీడియా ట్రెండ్స్ గురించి విద్యార్థులతో జరిగిన ఇంటరాక్టివ్ సెషన్‌లో, ఐపీఎల్ జట్లు,సినిమా హీరోల గురించి యువతలో విపరీతమైన చర్చ జరుగుతోందని సీపీ గుర్తించారు. మనం అభిమానించే సెలబ్రిటీలు లేదా క్రీడా బృందాలు ఎప్పుడైనా మన వ్యక్తిగత క్షేమం గురించి అడిగారా అని ప్రశ్నించారు. కేవలం మన కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు సమాజం మాత్రమే మన క్షేమాన్ని కోరుకుంటారన్నారు. కాబట్టి వారి కోసం మనం బాధ్యతాయుతంగా ప్రవర్తించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు సీపీ పలు సూచనలు చేస్తూ.. మొబైల్ ఫోన్ మన నియంత్రణలో ఉండాలని, మనం దానికి బానిసలం కాకూడదని హితవు పలికారు. ఈ సందర్భంగా రియా మాట్లాడుతూ..తాను టీవీల్లో మరియు రోడ్లపై జరిగే ప్రమాదాలను చూసినప్పుడు, సురక్షితంగా వాహనాలు నడపడం ఎంత ముఖ్యమో అర్థం చేసుకున్నానని తెలిపారు. తన వ్యక్తిగత అనుభవాల వల్ల ఈ అవగాహన మరింతగా పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, రోడ్డు భద్రతపై తమ అభిప్రాయాలను పంచుకున్న విద్యార్థులు దీక్షిత, ఆల్బర్ట్ రియాను సీపీ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. విద్యార్థుల్లో ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన పెంపొందించడం, బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడమే అరైవ్ అలైవ్ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. సదస్సులో ట్రాఫిక్ డీసీపీ-I జే. రంజన్ రతన్ కుమార్, ఏడీసీపీ జి. హనుమంత రావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీలు కె. చంద్రశేఖర్ రెడ్డి, మాదాపూర్ లా అండ్ ఆర్డర్ చెప్పు. శ్రీధర్, క్లహ్ యూనివర్సిటీ డీన్ బి. ఆనంద్, కొండాపూర్ ఎంపీఐ నవీన్, మాదాపూర్ ట్రాఫిక్ ఎస్‌హెచ్ఓ ఎ. శ్రీధర్ కుమార్, ఆర్ఐ శ్రీకాంత్, డీఐవిజయ్ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సాన్స్ స్కిన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**శంకర్‌పల్లి,ఏప్రిల్ 15,మన సాక్షి:**

శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రైల్వే స్టేషన్ రోడ్డు పోలీస్ స్టేషన్ పక్కన రామంతపూర్ వార్డులో గల సాన్స్ స్కిన్ అండ్ హెయిర్ ట్రాన్స్ ప్లాంటేషన్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం సీఐ మీర్ ముదస్సర్ అలీ రిబ్బన్ కట్ చేసి, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ వేసవి కాలంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల దహార్తిని తీర్చడం అభినందనీయమని తెలిపారు. ఎస్సై మంజుల మాట్లాడుతూ చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన డాక్టర్ సాయి సింధును సీఐ, ఎస్ఐలు అభినందించారు. డా. సాయి సింధు మాట్లాడుతూ ఎండల తీవ్రత రోజు రోజుకు పెరిగిపోతుందని, నిత్యం పరిసర గ్రామాల నుంచి పట్టణానికి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని, వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, పాషా, తేజ ఉన్నారు.

# అభివృద్ధి పనులపై అధికారులతో జోనల్ కమిషనర్ సమీక్ష

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 15,మన సాక్షి:**



శేరిలింగంపల్లి జోన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, పెండింగ్ ప్రాజెక్టులు ప్రజా సమస్యల పరిష్కారంపై జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే, ఐఏఎస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ 50 శాతానికి పైగా పూర్తయిన పనులను 99 రోజుల ప్రణాళికలోగా పూర్తిచేయాలని ఆదేశించారు. రోడ్లపై గుంతలను గుర్తించి ప్రతి 15 రోజులకు ఒకసారి నివేదిక సమర్పించాలన్నారు. అలాగే, పూడికతీత పనులను పూర్తిచేయాలని స్పష్టం చేశారు. పార్కులు క్రీడల విభాగానికి సంబంధించి అమీన్‌పూర్ పార్క్ పనులను తనిఖీ చేయాలని, క్రీడల అభివృద్ధి పనులను ఏప్రిల్ నెలాఖరులోగా పూర్తిచేయాలని సూచించారు. కొత్త స్టేడియాల కోసం ఖాళీ స్థలాల వివరాలను సోమవారంలోగా సమర్పించాలన్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో పటాన్‌చెరు పరిధిలో ఉన్న పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. ఖాజాగూడలోని ఎంజేరి బిల్డింగ్‌కు సంబంధించి స్ట్రక్చరల్ అనాలిసిస్ కోసం జేఎన్‌టీయూ అధికారులకు లేఖ రాయాలని ఆదేశించారు. జంక్షన్‌ల అభివృద్ధి పనులలో భాగంగా ఫుట్‌పాత్‌లు, మీడియన్ పెయింటింగ్ పనులకు సంబంధించి సర్కిల్ వారీగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ట్రాఫిక్ పోలీసులు గుర్తించిన 18 నీటి నిల్వ పాయింట్ల వద్ద శాశ్వత పరిష్కారాలు చూపాలని, అవసరమైన చోట తాత్కాలిక చర్యలు చేపట్టాలని చెప్పారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలని, ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ ఇంజనీరింగ్ విభాగాలపై ప్రత్యేక దృష్టి సారించి వారానికోసారి సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనుల్లో జాప్యం ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన కమిషనర్, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రధాన లక్ష్యంగా అధికారులు పనిచేయాలని సూచించారు. సమావేశంలో ఉప కమిషనర్లు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



**నాచారం,ఏప్రిల్ 15,మన సాక్షి:**

నాచారం డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్, బీజేపీ ఉప్పల్ మహిళా కన్వీనర్ అనితా పద్మారెడ్డి ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ, దానికి చట్టబద్ధత ఇవ్వడానికి పార్లమెంట్‌లో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసిన దేశ ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ పాలాభిషేకం నిర్వహించారు. మహిళలు ఎదురుచూస్తున్న ఈ చారిత్రాత్మక నిర్ణయంపై మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతి రెడ్డి,వరలక్ష్మి, దింపుల్, కల్పన, రమ,ఇందిరా, కాంత తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్ ఫలితాల్లో ఏపీ మోడల్ జూనియర్ కళాశాల విద్యార్థులు హవా

**రామసముద్రం,ఏప్రిల్ 15,మన సాక్షి:**




అన్నమయ్య జిల్లా మండలంలోని దిన్నిపల్లె సమీపంలోని ఏ పి మోడల్ కళాశాల విద్య అభ్యసించిన విద్యార్థులకు బుధవారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో ఏపీ మోడల్ జూనియర్ కళాశాల విద్యార్థులు హవా ఇంటర్ మొదటి సంవత్సరం ఎల్ మేఘన 488-500 సి ఇ సి కె సౌజన్య 480-500ఎం పి సి హేమశ్రీ 458-490 మార్కులతో ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ రెండవ సంవత్సరం పి. గీతా ఎం పి సి 959/1000ఎ. జ్ఞానశ్రీ ఎం పి సి 957/ 1000,పి. పల్లవి 955/ 1000ఎం పి సి విద్యార్థులు మంచి మార్కులు సాదించి, పాఠశాలకి, కళాశాలకి, తల్లిదండ్రులకి గౌరవాన్ని దక్కించారు. గతంలో పాఠశాల స్థాయిలో మా ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహంతో ఈ విజయం సాధించామని మరిన్ని విజయాలు సాధిస్తామని విద్యార్థులు ఆత్మవిశ్వాసం ప్రకటించారు. ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్, వైస్ ప్రిన్సిపాల్ నాగరాజు ఉపాధ్యాయులు అభినందించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మన పాఠశాలలో చదివి మంచి మార్కుల తో ఫలితాలు సాధించిన విద్యా ర్థులకు అభినందనలు తెలుపుతున్న మున్నుముందు మంచి ర్యాంకులతో భవిష్యత్తు బాగుండాలని కోరుకుంటున్నానన్నారు.

## శ్రీసమేత చంద్రశేఖర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**రామసముద్రం ఏప్రిల్ 15,మన సాక్షి:**



మండల కేంద్రంలోని దిగువ పేటలో కొలువైన శ్రీ పార్వతి సమేత చంద్రశేఖర స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు బాలాస్వామి మాసా శివరాత్రి బుధవారం స్వామివారికి, మరియు నందీశ్వరస్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించి పలు రకాలపుష్పాలతో స్వామిని అలంకరణ చేసి భక్తులకు స్వామివారిని దర్శనం కల్పించి తీర్థప్రసాధాలు అందజేశారు. ఆలయ పూజారి బాలాస్వామి మాట్లాడుతూ ప్రతి నెల అమావాస్య మాసాశివరాత్రి ముందురోజు వచ్చే చతుర్ధశి తిథిని మాస శివరాత్రిగా జరుపుకుంటారు. ఉదయాన్నే నిద్ర లేచిన తర్వాత స్నానాధికాలు ముగించుకుని దగ్గరలోని శివాలయ దర్శనం చేయాలని, ఉపవాసము ఉండి సదాశివుడిని మనసులో నిలుపుకుని ఆయన నామాన్ని స్మరించుకోవాలని . ప్రదోష సమయంలో ఆ సర్వేశ్వరుడికి అభిషేకం జరిపి, బిల్వదళాలతో అర్చించాలి. ఈ విధంగా చేయడం వలన సమస్త పాపాలు నశించడమే కాకుండా దోషాలు తొలగిపోతాయి. దీర్ఘ కాలిక అనారోగ్య సమస్యల నుండి ఉపశమనం, సకలశుభాలు చేకూరతాయని పండితులు చెపుతున్నారన్నారు.

## మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థినుల ప్రభంజనం

**నాచారం,ఏప్రిల్ 15,మన సాక్షి:**



ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ మల్కాజిగిరి గురుకుల కళాశాల -I కి చెందిన విద్యార్థినులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. రెండవ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని శ్రావ్య, మహిశ్రీ లు 1000 మార్కులకు గాను 990 సాధించగా, యశ్విత 980 మార్కులు సాధించింది. బై.పీ.సీ విభాగంలో 1000గాను మహియ 965 మార్కులు సాధించగా, సంజన 927 మార్కులు సాధించింది. మొదటి సంవత్సరం ఎంపీసీ లో 470 మార్కులకు గాను శరణ్య 461, షైక్ ఆసిఫా 458 లు సాధించారు. బైపీసీ విభాగంలో 440గాను సయ్యద్ షెస్తా 435, శ్వేత శ్రీ 433 మార్కులు సాధించారు. రెండవ సంవత్సరం 98 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఇంటర్ మొదటి సంవత్సరం 92 శాతం చొప్పున ఉత్తీర్ణత నమోదు కావడం విశేషం. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ డా.శైలజీ మాట్లాడుతూ విద్యార్థినుల కృషి, అధ్యాపకుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల సహకారంతోనే ఈ విజయాలు సాధ్యం అయ్యాయని తెలిపారు.

## తండాల సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి



**నర్సింహులపేట,ఏప్రిల్ 15,మన సాక్షి:**

తండాల సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినుకల రమేష్ అన్నారు. మండలంలోని లోక్య తండా గ్రామపంచాయతీ పరిధిలోని మామోజీ బంగారు తండాలో డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్ కృషితో సర్పంచ్ గూగులోత్ రాజేందర్ అధ్యక్షతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. 'ఇందిరమ్మ ఇండ్లు' పథకంపై కొందరు చేస్తున్న విషప్రచారాన్ని ఖండించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను కార్యకర్తలు ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారుగ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దాస రోజు రాజశేఖర్, ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు బానోతు దస్రు నాయక్ ,మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహబూబ్ ఖాన్,సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ గౌడ్, అలువాల శ్రీనివాస్, డోర్నకల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ యాదవ్, ఏఈ సుగుణాకర్ రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ఆణిముత్యాలు

**రామసముద్రం,ఏప్రిల్ 15,మన సాక్షి:**




అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఆణిముత్యాలు కళాశాల విద్య అభ్యసించిన విద్యార్థులకు బుధవారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో ప్రభుత్వ జూనియర్, సీనియర్ కళాశాల విద్యార్థులు ఆణిముత్యాలు ఇంటర్ మొదటి సంవత్సరం ఎం పీసీ రేవంత్ కుమార్ నాయుడు 416-470 గగన్ కుమార్ ఎం పి సి 404-470సి ఈ సి కిరణ్ కుమార్ రెడ్డి హేమశ్రీ 423-500మార్కులతో ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ రెండవ సంవత్సరం పి. గీతా సి ఈ సి 874/1000ఎం. ఇందుప్రియ ఎం పి సి 858/ 1000,అమిత్ కుమార్ /1000సి ఈ సి విద్యార్థులు మంచి మార్కులు సాదించి, ప్రభుత్వ జూనియర్ కళాశాలకి, తల్లిదండ్రులకి గౌరవాన్ని దక్కించారు. మా ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహంతో ఈ విజయం సాధించామని మరిన్ని విజయాలు సాధిస్తామని విద్యార్థులు ఆత్మవిశ్వాసం ప్రకటించారు. జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు అభినందించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మన పాఠశాలలో చదివి మంచి మార్కులతో ఫలితాలు సాధించిన విద్యా ర్థులకు అభినందనలు తెలుపుతున్న మున్నుముందు మంచి ర్యాంకులతో భవిష్యత్తు బాగుండాలని కోరుకుంటున్నానన్నారు.

## ఉపాధి కూలీలకు మెడికల్ కిట్ అందుబాటులో ఉంచాలి

**వెల్దండ,ఏప్రిల్ 15,మన సాక్షి:**



వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామంలో జరుగుచున్న ఉపాధిహామీ పని ప్రదేశాన్ని బుధవారం ఎంపీడీఓ కృష్ణయ్య సందర్శించడం జరిగింది. కూలీలకు రోజువారీ వేతనం రూ. 307/- లు వచ్చేవిధంగా పనిచేయుటకు అవగాహన కల్పించడం జరిగింది. పని ప్రదేశంలో త్రాగునీరు ఏర్పాటు, మెడికల్ సిబ్బందిచే ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ప్రతిరోజు 100 కు పైగా కూలీలు పనికి వచ్చునట్లు చర్యలు తీసుకొనుటకు పంచాయతీ కార్యదర్శి గారికి, మెట్లకు తగు సూచనలు చేయడం జరిగింది. మ. 2.00 గంటలకు ఎంపీడీఓ ఆఫీస్ యందు అందరు మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఉ. 10.30 గంటలకు జరుగుతుంది 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశంలో ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి నివేదికలు సిద్ధంగా ఉంచుకొనుటకు సన్నాహక సమావేశంలో అందరు అధికారులకు సూచనలు చేయడం జరిగింది.

## శ్రీ చైతన్య స్కూల్ లో "అరైవ్ అలైవ్" అవగాహన కార్యక్రమం

**శంకర్‌పల్లి,ఏప్రిల్ 15,మన సాక్షి:**



ప్రజల ప్రాణ భద్రతను కాపాడే లక్ష్యంతో శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని శ్రీ చైతన్య స్కూల్ లో "అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత పై విద్యార్థులకు పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని, రక్షణాత్మక డ్రైవింగ్ పాటించాలని తెలిపారు. ఎడమ వైపు నుంచి ఓవర్టేక్ చేయడం ప్రమాదకరమని, అతివేగం ప్రాణాంతకమని హెచ్చరించారు. మైనర్ల డ్రైవింగ్ నిషేధమని, మద్యం సేవించి వాహనం నడపడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎస్సై దేవేందర్, ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ఇంటర్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సత్కారం

**గొదవరిఖని,ఎప్రిల్ 15,మన సాక్షి:**



ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కుల సాధించిన ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులను పెద్దపల్లి జిల్లా నోడల్ అధికారి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దాసరి కల్పన వారిని సత్కరించి, అభినందలు తెలియజేయడం జరిగింది, జిల్లా నోడల్ అధికారి మాట్లాడుతూ రాబోయే విద్యా సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న మధ్యాహ్న భోజన పథకం మరియు అల్పాహారానికి సంబంధించి విద్యార్థులు సద్వినియోగం చేసుకొని, బాగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని అలాగే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని, చదువు చెప్పిన అధ్యాపకులకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు, బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల అధ్యాపకులు విద్యార్థిని తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.

## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు విరాళం



వెల్దండ, ఏప్రిల్ 15,మన సాక్షి:

వెల్దండ మండలంలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చల్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు కొమ్ము రామస్వామి తన వంతు సహాయంగా రూ. 10 వేల రూపాయల నగదును బుధవారం కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహనీయుని విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి తనవంతుగా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. అనంతరం ఆయనను కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పడాల వెంకటేష్, కొమ్ము రవి, పకాడి పరమేష్,పోలే అంజయ్య, మాసయ్య, కొమ్ము సాయికుమార్, పకాడీ గోవర్ధన్, కొమ్ము అభిలాష్ మహారాజ్,పకాడి విజయ్ కుమార్, పకాడీ సురేష్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థికి ప్రోత్సాహక బహుమతి

వెల్దండ, ఏప్రిల్ 15,మన సాక్షి:



ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఆదివారం విడుదల అయిన ఇంటర్ ఫలితాల్లో పోతేపల్లి గ్రామానికి చెందిన ఎనుముల తిరుపతయ్య కూతురు ఎనుముల హాసిని ఇంటర్ మొదటి సంవత్సరం లో 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించడం జరిగింది. ఈ విషయం తెల్సుకున్న కల్వకుర్తి మార్కెట్ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ విద్యార్థిని శాలువా కప్పి సన్మానించి రూ.10000 పై చదువులకు ప్రోత్సాహక బహుమతి అందించడం జరిగింది. ఒక నిరుపేద కుటుంబంలో జన్మించి ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదువుతూ అసాధారణ ప్రతిభ ద్వారా మంచి మార్కులు సాధించడం ఊరికి ఎంతో గర్వకరణం అని కొనియాడడము జరిగింది భవిష్యత్తులో పై చదువులకు తన వంతు సహాయసహకారాలు అందిస్తాను అని పేర్కొనడం జరిగింది . ఈ కార్యక్రమంలో వెంకటయ్య, యాదగిరి, కృష్ణయ్య, తిరుపతయ్య గౌడ్, మల్లేష్ గౌడ్ , చంద్రయ్య , రామ్ చందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కో అప్షన్ సభ్యులుగా బీజేపీ పార్టీ నుండి నామినేషన్ దాఖలు



ఆమనగల్లు,ఏప్రిల్ 15,మన సాక్షి:

ఆమనగల్లు మున్సిపాలిటీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ తరపున కో-ఆప్షన్ సభ్యులుగా కండె సీతమ్మ,చుక్క అల్లజీ,హలీమా బేగం సలీం లు నామినేషన్ దాఖలు చేశారు. బుధవారం నామినేషన్ దాఖల పత్రాలను మున్సిపాలిటీ కమిషనర్ శంకర్ నాయక్ కు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ తల్లోజు గీతా ఆచారి మాజీ జడ్పీటీసీ కండె హరి ప్రసాద్ మాట్లాడుతూ స్థానిక అభివృద్ధి ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఈ నాయకులు కట్టుబడి పనిచేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ గోరటి నరసింహ, మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్స్ నేనావత్ నిరంజన్,నేనావత్ సునీత - ప్రశాంత్,మాజీ చైర్మన్ రాంపాల్ నాయక్, మాజీ వైస్ చైర్మన్ దుర్గయ్య, గంగ రవి గౌడ్, కండె భాస్కర్, నాగిళ్ల సందీప్, కిరణ్, పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

కొడంగల్,ఏప్రిల్ 15,మన సాక్షి:



కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం దేవర్ పసల్వాద్ గ్రామానికి చెందిన శాంతమ్మ కు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును కొడంగల్ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తిరుపతి రెడ్డి ఆదేశాల మేరకు సకాలంలో తమకు ఆర్థిక సాయం అందేలా కృషిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యక్య అధికారి కాడ వెంకట్ రెడ్డి , ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు మోహన్ నాయక్, దేవర్ పసల్వావాద్ ,స్థానిక సర్పంచ్ కూర రాజు, శామప్ప తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించి రోడ్డు భద్రత నియమాలు పాటించండి

గోదావరిఖని,ఏప్రిల్ 15,మన సాక్షి:



రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ (అరైవ్ -అలైవ్ ) కార్యక్రమం లో భాగంగా గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్ర సేనా రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై విద్యార్థుల్లో, ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ అవగాహన సమావేశాలు నిర్వహించారు. స్కూల్స్ లలో భద్రత, ప్రమాదాల నివారణ భాగంగా అవగాహనా కల్పించి విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులకు హెల్మెట్ ధరించే అవసరంపై లేఖలు రాయించి వినూత్న కార్యక్రమం చేపట్టారు. విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులకు హెల్మెట్ ధరించే అవసరంపై, ట్రాఫిక్ నిబంధనలపై లేఖలు రాయించారు. తల్లిదండ్రులు తమ పిల్లల భద్రతను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని విద్యార్థులు వారి ప్రియమైన నాన్నకి, రోడుపై చాలా ప్రమాదాలు అవుతున్నాయని, నాన్న హెల్మెట్ ధరించు మాకు తీసుకొనిరా. నాకు అమ్మకు కూడా హెల్మెట్ తీసుకు రా అని లేఖల ద్వారా విద్యార్థులు విజ్ఞప్తి చేశారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, నియమాలు పాటించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని సీఐ పేర్కొన్నారు. కార్యక్రమాలలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, ఎస్ ఐ రమేష్, అనూష, పాల్గొన్నారు.

## నిరుద్యోగుల కోసం ఉచిత శిక్షణ కేంద్రం

ఆమనగల్లు,ఏప్రిల్ 15,మ నసాక్షి:



నిరుద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించేందుకే ఉచిత శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చెప్పారు. బుధవారం మండల పరిధిలోని కర్కాల్ పహాడ్ గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలో టాస్క్ సిఓఓ ఐక్యత చైర్మెన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొదటి ఉచిత ఎస్సై కానిస్టేబుల్ శిక్షణ తరగతుల కేంద్రాన్ని కడ్తాల్ సీఐ గంగాధర్ ఎస్సై వరప్రసాద్లో కలిసి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు గ్రామీణ ప్రాంతాల్లోని ఎంతో ప్రతిభావంతులైన యువత ఆర్థిక స్తోమత లేక పట్టణాలకు వెళ్లి కోచింగ్ తీసుకోలేక తమ కలలను మధ్యలోనే వదులుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కోచింగ్ ఫీజులుహాస్టల్ ఖర్చులు ప్రయాణ వ్యయాలు ఇవన్నీ భరించలేక చాలా మంది యువత తమ లక్ష్యాలకు దూరమవుతున్నారని,అలాంటి నిరుపేద యువతకు అండగా నిలవడానికే ఈ ఉచిత కోచింగ్ శిబిరాన్ని ప్రారంభించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తేజీ రామ్ తో పాటు పరిసర గ్రామాల సర్పంచ్లు రామ్ చందర్, అమర్ సింగ్,చిట్టి రమేష్ నాయక్,దాస్ నాయక్,రమేష్ నాయక్,వార్డు సభ్యులు,విశ్వ అకాడమీ లెక్చరర్లు విశ్వ,బిక్షు, లతో పాటు స్థానిక నాయకులు, యువత,జలాల్,సురేందర్, మహేష్, జహంగీర్,రఘు,లింగం, మల్లేష్ నాయక్,నాగేష్ నాయక్, లు,పాల్గొన్నారు.

## డీలిమిటేషన్ కేవలం రాజకీయ సవరణగా మిగలొద్దు

హైదరాబాద్ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కేంద్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక జారీ చేశారు. దక్షిణాదికి ప్రాతినిధ్యం తగ్గేలా డీలిమిటేషన్ జరిగితే అది కేవలం ఒక రాజకీయ ప్రక్రియగానో లేక చట్ట సవరణ గానో మిగిలిపోదని అన్నారు. మొత్తం దక్షిణ భారతదేశం అంతటా ఒక బలమైన ప్రజా ఉద్యమానికి దారితీస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని తేల్చి చెప్పారు. మూడేళ్ల క్రితం తాము తీసుకున్న దృఢమైన నిర్ణయానికే కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. తామంతా గర్వించదగ్గ భారతీయులమని, దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న అత్యుత్తమ రాష్ట్రాల ప్రతినిధులమని కేటీఆర్ పేర్కొన్నారు. జనాభా నియంత్రణతో పాటు వివిధ రంగాల్లో అద్భుత ప్రగతి సాధిస్తున్న దక్షిణ రాష్ట్రాలకు, ఈ పునర్విభజన వల్ల రాజకీయంగా అన్యాయం జరగడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలను ప్రోత్సహించాల్సింది పోయి, వాటి ప్రాతినిధ్యాన్ని తగ్గించడం

ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన విమర్శించారు. దేశంలోని అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయిన పార్లమెంటులో తమ ప్రజల స్వరాన్ని, ప్రతినిధిత్వాన్ని అణచివేయాలని చూస్తే తాము నిశ్శబ్దంగా చూస్తూ ఉండబోమని స్పష్టం చేశారు. దక్షిణ భారతీయుల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాలని అన్నారు. 'ఢిల్లీ పాలకులు మా మాట వినాలని, బుద్ధి ప్రబలాలని ఆశిస్తున్నాం' అంటూ సోషల్ మీడియా ఎక్స్‌లో కేటీఆర్ పోస్ట్ చేశారు.

## సిఎం రేవంత్ తీరుపై బిజెపి మండిపాటు

హైదరాబాద్ మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజనపై సిఎం రేవంత్ రెడ్డి అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ రెంటినీ కలపడాన్ని కుట్ర కోణంగా అభిప్రాయపడ్డారు. దీనిపై అఖిలపక్షం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రధానికి లేఖ రాశారు. అయితే రేవంత్ అభిప్రాయాలను బిజెపి నేతలు తోసిపుచ్చారు. పార్లమెంట్ అత్యున్నత వేదిక అని, అక్కడే జరగబోతోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రేవంత్‌కు అవగాహన లేదని బండి సంజయ్ కూడా వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోదీకి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాసిన లేఖపై భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు కూడా స్పందించారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. భయాన్ని వ్యాప్తి చేయడం ఆపండి. రాజ్యాంగం లోని ఆర్టికల్ 81ను చదవండి. డీలిమిటేషన్ కేవలం జనాభాపైనే ఆధారపడదు. అవసరమైన ఇతర అంశాలను కూడా డీలిమిటేషన్ కమిషన్ పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. సీట్ల పెంపు కోసం ఏ ఫార్ములాను అనుసరించాలనే నిర్ణయాన్ని ఆ కమిషన్‌కే వదిలారు. అయినా ఎలాంటి కారణం లేకుండా మీరు రాజకీయాలు చేస్తున్నారు.. షేమ్ అని రామచందర్‌రావు తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్లతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టవద్దని రేవంత్ అన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పెంపుపై అఖిలపక్ష భేటీ నిర్వహించాలని కోరారు. కీలక నిర్ణయాల్లో రాష్ట్రాలు, రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకోవాలి. డీలిమిటేషన్‌పై అన్ని రాష్ట్రాలు, రాజకీయపార్టీల ఏకాభిప్రాయం సాధించాలి. నియోజకవర్గాల పెంపులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయొద్దు. జాతీయస్థాయిలో విస్తృత అభిప్రాయ సేకరణ తర్వాతే డీలిమిటేషన్ చేయాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో రామచందర్‌రావు స్పందిస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## రోడ్డు భద్రత పై విద్యార్థుల మానవహారం

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 15, మన సాక్షి :




రోడ్డు భద్రత పై బుధవారం నారాయణపేట మండలం జాజాపూర్,అప్పక్ పల్లి గ్రామాల్లో రూరల్ ఎస్సై సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు మానవహారం నిర్వహించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అరయవ్ అలైవ్ కార్యక్ర మంలో భాగంగా ఆపాక్ పల్లి చౌరస్తా,జాజాపూర్ పాఠశాలలో రూరల్ ఎస్సై సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి రోడ్డు భద్రతపై మానవహారం ఏర్పాటు చేసి ప్రజల్లో అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు తమ తల్లిదండ్రులకు రోడ్డు భద్రతా నియమాలు పాటించాల్సిన అవసరాన్ని వివరించే లేఖలు రాయించారు. ఆ లేఖలను ఇంటికి తీసుకెళ్లి తల్లిదండ్రులకు అందజేయాలని ఎస్సై సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై సతీష్ రెడ్డి మాట్లాడుతు రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల అవగాహన ఎంతో కీలకమని, ముఖ్యంగా యువత, విద్యార్థులు ముందుకు వచ్చి సమాజంలో మార్పు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు మరియు పోలీసులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ సర్పంచ్..!

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 15,మన సాక్షి:



నారాయణపేట మండలం వందర్ గుట్ట తాండ గ్రామ సర్పంచ్ రేణుక బాలు నాయక్, 20 మంది నాయకులు బుధవారం సివిఆర్ భవన్ లో మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సర్పంచ్ రేణుక బాలు నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి చూసి పార్టీలో చేరామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, మండల అధ్యక్షుడు శివారెడ్డి, గౌస్, జనార్ధన్, యాదయ్య నాయకులు పాల్గొన్నారు.

## నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు

కొల్చారం,ఏప్రిల్ 15,మన సాక్షి:



భవిష్యత్తులో నీటి సమస్యలు రాకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని రంగంపేట గ్రామ సర్పంచ్ అరిగే స్వర్ణలత విజయ్ కుమార్, ఉప సర్పంచ్ చిటుకుల సురేష్ అన్నారు. బుధవారం సదశివ నగరం లో పాత బోరు బావిలో నీళ్లు అడుగంటడం, కొత్తగా డ్రిల్లింగ్ చేయించడం తో పుష్కలంగా నీళ్లు వచ్చాయి. ఈ సందర్భంగా సర్పంచ్ అరిగే స్వర్ణలత విజయ్ కుమార్ మాట్లాడుతూ వేసవికాలం ని దృష్టిలో ఉంచుకొని నీటి సమస్య లేకుండా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిట్కుల సురేష్, బిఆర్ఎస్ గ్రామ యూత్ అధ్యక్షులు ఉసికే సుధాకర్,బాలరాజ్,బోయిని వెంకట్,కిష్టయ్య,తదితరులు పాల్గొన్నారు.